





RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 242 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 23-12-2025 పేజీలు-8 | వెల: రూ. 5.00

## 29 నుంచి అసెంబ్లీ

- డిసెంబర్ 30, 31, జనవరి 1 సెలవు
- మళ్లీ 2వ తేదీ నుంచి కొనసాగింపు
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి మంతనాలు

. హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు డిసెంబరు 29 నుంచి ప్రారంభంకానున్నాయి. డిసెంబరు 30, 31, జనవరి 1న అసెంబ్లీకి సెలవులిచ్చే అవకాశాలు ఉన్నాయి. మళ్లీ జనవరి 2వ తేదీ నుంచి సమావేశాలు కొనసాగనున్నాయి. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంత్రులతో భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాలు, కేసీఆర్ విమర్శలు, కృష్ణా, గోదావరి జలాల సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల నీటివాటాలు, కేంద్రం వద్ద

-మిగతా 2 లో



## సర్ సమీక్షలో ఘోర తప్పిదాలు..

- ఈసీపై మమత ఆరోపణ
- మైనారిటీల ఓట్లు తొలగిస్తున్నారు: ఉదయనిధి

న్యూఢిల్లీ

తమ రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) తప్పుల తడకగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీ చెప్పినట్లు ఆడుతోందని ఆమె ఆరోపించారు. కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో టీఎంసీ బూత్ స్థాయి ఏజెంట్లతో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ ఓటరు నమోదు ప్రక్రియలో ఘోర తప్పిదాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారమివ్వకుండా పరిశీలకులను ఎన్నికల సంఘం నియమిస్తోందని.. ఇది పారదర్శకత, ఫెడరల్ హక్కులపై ప్రశ్నలు లేవనెత్తుతోందని ఆమె తెలిపారు. సర్ విచారణల కోసం మైక్రో అబ్జర్వర్లుగా కేంద్ర ప్రభుత్వ అధికారులను ఎన్నికల సంఘం నియమించడాన్ని ఆమె తప్పుపట్టారు. ఎన్నికల కమిషన్ నుంచి మరింత ఎక్కువ జవాబుదారీతనం ఉండాలని ఆమె డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో

# జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే


### సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

- మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు
- కేసీఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి.
- మంత్రులతో సమిక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):
పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ,

-మిగతా 2 లో





## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్
- ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్ష

అమరావతి,డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):
లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని..

-మిగతా 2 లో


## ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధం

- ఈ నెల 24న బాహుబలి రాకెట్ ప్రయోగం

నెల్లూరు,
సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం



-మిగతా 2 లో



## సుంకాలు లేకుండా వర్క్ వీసాలు..

- భారత్-న్యూజిలాండ్ మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ

భారత్, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కోసం చర్చలు ముగిసినట్లు భారత దేశం సోమవారం ప్రకటించింది. ఈ ఒప్పందంపై మూడు నెలల్లోగా సంతకాలు జరుగుతాయని, ఆ తర్వాత అమల్లోకి వస్తుందని సమాచారం. భారత దేశం ఎగుమతి చేసే వస్తువులను నూటికి నూరు శాతం న్యూజిలాండ్ మార్కెట్‌లోకి అనుమతించడం, వీటిపై ఎటువంటి సుంకాలు విధించకపోవడం ఈ ఒప్పందంలో ముఖ్యాంశం.5,000 మంది ప్రొఫెషనల్స్‌కు టెంపరరీ ఎంప్లాయ్‌మెంట్ ఎంట్రీ వీసాలు, 1,000 వర్క్, హాలిడే వీసాలు ఇవ్వడానికి కోటాను నిర్ణయించారు. రానున్న 15 ఏండ్లలో భారత్‌లో 20 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టడానికి న్యూజిలాండ్ అంగీకరించింది.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

### అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్

- ఎంఓయూలపై కేసీఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కేసీఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు





హైదరాబాద్,
తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం

-మిగతా 2 లో

## జర్నలిస్టులకు త్వరలో కొత్త అక్రిడిటేషన్లు

- సర్కారు జీవో జారీ
- మార్గదర్శకాలు విడుదల




హైదరాబాద్
రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో 252ను జారీ చేసింది. ఈమేరకు కొత్త నిబంధనలను రూపొందించింది. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేండ్లుగా ప్రభుత్వం నిర్ణయంచింది.

-మిగతా 2 లో

## ఏపీకి, ఢిల్లీకి భయపడుతున్న సీఎం



- తెలంగాణ ప్రజలకు మంత్రి ఉత్తమ్ క్షమాపణ చెప్పాలి
- పాలమూరు బిడ్డ అంటూ మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి
- నల్లగొండ, పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో సభలు పెడతాం
- ఊరూరా డప్పుకొట్టి ప్రజల్లోకి వెళ్తాం : మాజీమంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి 45 టీఎంసీలు చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాయడం చారిత్రక తప్పిదమని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ లేఖను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ

-మిగతా 2 లో

## కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు

- పల్లెల్లో ప్రమాణ స్వీకారాలు..గ్రామగ్రామాన ర్యాలీలు, విజయోత్సవాలు
- సర్పంచులకు బాధ్యతలు అప్పగించిన ప్రత్యేకాధికారులు
- పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రమాణం
- మొదటి రోజే హామీలను అమల్లోకి తెచ్చిన పలువురు సర్పంచ్‌లు

హైదరాబాద్,
పంచాయతీ పాలకవర్గాలు రద్దైన రెండేండ్ల తరువాత కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వారికి ప్రత్యేకాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఈ నెల 11, 14, 17వ తేదీల్లో మూడు విడతల్లో నిర్వహించిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో గెలుపొందిన వారితో గ్రామాగ్రామన ప్రమాణ స్వీకారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల విజయోత్సవ సంబురాలు ఘనంగా జరిగాయి. పార్టీలకతీతంగా గ్రామాలాభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ప్రజలకు జవాబుదారీగా ఉంటామని వారంతా ప్రమాణం చేశారు. ఇదే సమయంలో కొందరు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మొదటి రోజే అమలు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో కొత్తగా సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార



-మిగతా 2 లో

# 29 నుంచి అసెంబ్లీ

(మొదటి తరువాయి)

పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఏపీ అక్రమ నీటి వినియోగం, అనుమతి లేకుండా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను శాసనసభ సమావేశాల సందర్భంగా చర్చకు పెట్టనున్నట్టు సమాచారం. నీటిపారుదల అంశాలపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిలదీయాలని మంత్రులతో చర్చించినట్టు తెలిసింది. ఈ భేటీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, పీఏసీఎస్ ఎన్నికలు, మున్సిపల్, జెడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్టు సమాచారం. గత సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు ఆగస్టు 2025లో పంచాయతీరాజ్ చట్ట సవరణకు శాసనసభ ఆమోదం కూడా తెలిపింది. అయితే రిజర్వేషన్లు 50శాతం పరిమితి మించడాన్ని రాజ్యాంగ విరుద్ధమంటూ అక్టోబర్‌లో హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్లు లేకుండా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపకూడదని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం పరిమితిని తొలగించాలని ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభలో తీర్మానాలు, పార్లమెంటులో ప్రయివేటు బిల్లులు, ఢిల్లీలో ధర్నాలు తదితర చర్యలకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నది. కాగా జనవరి 2 నుంచి జరిగే శీతాకాల సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## సర్ సమీక్షలో ఘోర తప్పిదాలు..

(మొదటి తరువాయి)

**మైనారిటీల ఓట్లు తొలగిస్తున్నారు: ఉదయనిధి**

మైనారిటీలు, బలహీన వర్గాల ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడానికి ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ని కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సోమవారం ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఓటర్లను జాబితా నుంచి ఈ ప్రక్రియ ద్వారా తొలగించారని ఆయన తెలిపారు.

పరిపాలన ప్రక్షాళన సాకుతో మైనారిటీలు, దళితులు, ముస్లింలను లక్ష్యంగా చేసుకునేందుకు సర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఇదివరకు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన వాదనను ఉదయనిధి సోమవారం విలేకరుల సమావేశంలో పునరుద్ఘాటించారు. ఓటింగ్ హక్కుల హననానికి జరుగుతున్న ప్రయత్నంగా సర్ సమీక్షను ఆయన అభివర్ణించారు. తమిళనాడు వ్యాప్తంగా దాదాపు 97 లక్షల ఓటర్ల తొలగింపు జరిగిందని, ప్రజలు తక్షణమే మేల్కొనాలని ఆయన అన్నారు.

## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

(మొదటి తరువాయి)

ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## ఇస్రో మరో ప్రయోగానికి సిద్ధం

(మొదటి తరువాయి)

ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

## ఏపీకి, ఢిల్లీకి భయపడుతున్న సీఎం

(మొదటి తరువాయి)

భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 టీఎంసీలకు బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం అటవీ, పర్యావరణ వంటి ఏడు అనుమతులను ఇచ్చిందని గుర్తు చేశారు. 90 టీఎంసీ లకు సంబంధించి 2022లో జీవో నెంబర్ 246ను జారీ చేశామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను వెనక్కి తెచ్చిందన్నారు. ఏడు నెలలవుతున్నా ప్రభుత్వం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. ఏపీలో చంద్రబాబు, ఢిల్లీలో మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి భయపడుతున్నారని అన్నారు. 90 టీఎంసీలను 45 టీఎంసీలకు తగ్గించి తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసున్నారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. 2014 నుంచి 2023 వరకు 17.24 లక్షల ఎకరాల భూమి కి సాగునీరు అందించామని అన్నారు. మిషన్ భగీరథ, చెక్‌డ్యామ్‌ల ద్వారా 31 లక్షల ఎకరాల భూమిని స్థిరీకరించామని వివరించారు. బీఆర్ఎస్ హయాం లో మొత్తం 48 ఎకరాల భూమికి నీళ్లిచ్చామని అన్నారు. 2024-25లో 6,55,895 ఎకరాలకు, 2025-26లో 5,05,000 ఎకరాలు కలిపి మొత్తం 11 వేల ఎకరాలకు నీళ్లిస్తామన్నారనీ, ఎక్కడ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా తప్పు చెప్పానంటూ క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లను కూల్చివేస్తున్న అసలైన ఉగ్రవాది రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూలితే శవాలను బయటకు తీయలేని చాతగాని ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి ప్రయోజనాలు పట్టడం లేదన్నారు. ఈ ద్రోహాన్ని వదిలిపెట్టబోమని చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఊరూరా డప్పు కొట్టి ప్రజల్లోకి వెళ్తామన్నారు. ఆయా జిల్లాల్లో సభలు నిర్వహిస్తామని అన్నారు. 90 టీఎంసీల కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

# జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే

(మొదటి తరువాయి)

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సాహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు



నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

(మొదటి తరువాయి)

కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని



గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జర్నలిస్టులకు త్వరలో కొత్త అక్రిడిటేషన్లు

(మొదటి తరువాయి)

ఇప్పుడు ఏర్పాటయ్యే కమిటీలే మళ్లీ కొత్తవి వచ్చే వరకు కొనసాగుతాయి. తాజా జీవోలో అక్రిడిటేషన్లను రెండుగా వర్గీకరించారు. ఫీల్డ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు కార్డులు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు అందజేశారు. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వనున్నట్టు కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే మీడియా కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు ఉపయోగించు కోవచ్చని జీవోలో తెలియజేశారు. ఇదిలా ఉండగా డిజిటల్ మీడియాకు తొలిసారిగా అక్రిడిటేషన్ నిబంధనలను ప్రభుత్వం విడుదల చేసింది. డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది యూనిక్ విజిటర్లు ఉండాలని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారని జీవోలో తెలియజేశారు. ఇదిలావుండగా ఆయా పత్రికలకు అర్హతలను ప్రభుత్వం నిర్ణయించింది. పత్రికలకు సంబంధించి కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పీఆర్‌జీఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి శాటిలైట్ ఛానళ్లు 50 శాతం వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలనీ, లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం మూడు బులెటిన్లు టెలికాస్ట్ చేయాలని నిబంధనల్లో పొందుపరిచారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హతగా నిర్ణయించింది. 15 ఏండ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏండ్ల అనుభవంతో పాటు 58 ఏండ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని నిబంధనల్లో పేర్కొన్నారు. అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు మీడియా అకాడమీ చైర్మెన్ రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీకి చైర్మెన్‌గా, సమాచారా శాఖ కమిషనర్ లేదా స్పెషల్ కమిషనర్ కో-చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ప్రతినిధులుగా ఉంటారని మార్గదర్శకాలు వివరించారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మెన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని నిబందనల్లో పేర్కొన్నారు. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుందని జీవోలో తెలిపారు.

# కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు


(మొదటి తరువాయి)

మహోత్సవాలతో పల్లెలు మురిసిపోయాయి.రెండేండ్లుగా ప్రత్యేక పాలనలో ఉన్న గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లకు ప్రత్యేకాధికారులు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ప్రమాణస్వీకారం అనంత రం బాధ్యతలు తీసుకుంటూ సర్పంచ్‌లు సంతకాలు చేశారు. దీంతో ప్రతి గ్రామ పంచాయతీలో సందడి వాతావరణం నెలకొంది. వివిధ పార్టీల నాయకులు కొలువుదీరిన పాలకవర్గాల సభ్యులను ఘనంగా సన్మానించారు. పంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్‌లు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాన వీధుల్లో టపాసులు పేలుస్తూ డప్పులు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో కేరింతలు పెడుతూ నృత్యాలు చేశారు. రోడ్‌షోలు నిర్వహించారు. కొందరు కాలినడకన ఇంటింటికీ వెళ్లి ఓటు వేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 72 మండలాల పరిధిలో 1613 గ్రామపంచాయతీలలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 10 గంటల నుంచి ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారాలు చేయించారు. కొమురంభీం



జిల్లా వాంకిడిలో సర్పంచ్ మరికొంతమంది వార్డు సభ్యులు గైర్హాజర య్యారు. ఉపసర్పంచ్, మరికొందరు వార్డు సభ్యులు ప్రమాణం చేశారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని రామలక్ష్మణపల్లి గ్రామంలో 80 ఏండ్ల వృద్ధురాలు షేక్ చోటిబి వార్డు మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై.. సోమవారం ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారలకు ప్రొసీడింగ్ అందజేత



**ఆమనగల్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బీసీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుడైన పోచయ్యకు అధికారికంగా ప్రొసీడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ పాల్గొని లబ్ధిదారుడికి పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, బాబా పరమేష్ తదితరులు హాజరై పథకం అమలు ప్రాముఖ్యతను వివరించారు. పేదలకు భద్రమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు.

## మనోహరాబాద్‌లో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం




**మనోహరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మనోహరాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గం ఘనంగా ప్రమాణస్వీకారం చేసింది. ఈ సందర్భంగా కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సంకల్పించారు.
గ్రామ సర్పంచ్‌గా చీర్ల అనూష బాధ్యతలు స్వీకరించగా, ఉప సర్పంచ్‌గా టేక్మాల్ వెంకట్ రెడ్డి ప్రమాణం చేశారు.
వార్డు సభ్యులుగా నిమ్మల పరుశురామ్, కేశబోయిన నవనీత, కర్రోళ భవాని, ర్యాకల నిర్మల, బండి భూపాల్, నాచారం సంధ్య, హాజీ బేగం, చెలిమెల రమేశ్, సంద శ్రీశైలం, నిమ్మల యాదగిరి, దుర్గం రమ్య ప్రమాణస్వీకారం చేశారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి పథంలో పంచాయతీ ముందుకు సాగాలని నూతన పాలకవర్గం సంకల్పబద్ధత వ్యక్తం చేసింది.

## గౌతోజీగూడలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం




**మనోహరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మనోహరాబాద్ మండలంలోని గౌతోజీగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతన పాలకవర్గం ఘనంగా ప్రమాణస్వీకారం చేసింది. ఈ సందర్భంగా కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి, గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని సంకల్పించారు.గ్రామ సర్పంచ్‌గా పర్షబోయిన నాగరాజు బాధ్యతలు స్వీకరించగా, ఉపసర్పంచ్‌గా ఎర్ర నాగరాజు ప్రమాణం చేశారు.
వార్డు సభ్యులుగా చుక్క సత్యం, చుక్క కుమార్, మాసుల సిద్ధమ్మ, పర్షబోయిన సత్యనారాయణ, చాపల శిరీష ప్రమాణస్వీకారం చేశారు.గ్రామ ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి పథంలో పంచాయతీ ముందుకు సాగాలని నూతన పాలకవర్గం సంకల్పబద్ధత వ్యక్తం చేసింది.

## కరీంనగర్ రూరల్ మండలంలో సర్పంచుల సన్మానం



**కరీంనగర్ మండలం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చేకూర్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన భాష బివేణి సరోజన, ఉపసర్పంచ్ గాలిపెల్లి రవీందర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నారాయణ యాగం మరియు తిరుకల్యాణం







**నేరేడు మెట్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజు నారాయణ యాగం నిర్వహిస్తున్నారు. 6వ రోజు నారాయణ యాగం, శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుకల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండితులు ధనుర్మాసం ప్రత్యేకతను, తిరుకల్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వేడుక అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. మొత్తం 300 మందికి పైగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ధనుర్మాసంలో ప్రతిరోజు నారాయణ యాగం, తిరుప్పావై సేవ, 30 డిసెంబర్ వైకుంట ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారదర్శనం, జనవరి 2న లక్ష పుష్పార్చన మరియు కుంకుమార్చన, జనవరి 7న సంగీతగాన నివేదన, జనవరి 8న 108 దీపాలతో మంగళహారతులు, జనవరి 11న 108 గంగాలతో పాయసం నివేదన, జనవరి 12న మహా పూర్ణాహుతి, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కల్యాణం మరియు వివాహం కాని వారి కోసం వారణమాయీరం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు..

# న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం

**-ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ డిమాండ్**



**ఆమనగల్లు, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
న్యాయవాదుల విధి నిర్వహణకు భద్రత కల్పించేలా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ గట్టిగా డిమాండ్ చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి, న్యాయవ్యవస్థకు ముప్పుగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో 'చలో సెక్రటేరియట్' పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు హనుమంత్ రెడ్డి, ఫణీంద్ర భార్గవ్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కార్యదర్శి కార్తీక్, షాద్‌నగర్ బార్ అధ్యక్షులు వేణుగోపాలరావు, మహేశ్వరం బార్ అధ్యక్షులు హరికిషన్ గౌడ్, కార్యదర్శి సుభాష్ రెడ్డి, ఖుషి ఫౌండేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది మడుపు శశికాంత్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా పలువురు న్యాయవాదులు దాడులకు గురవుతున్నారని, కొన్ని ప్రాంతాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందని గుర్తు చేశారు. న్యాయవాదులే కాకుండా వారి కుటుంబాల రక్షణ కోసం కూడా ప్రత్యేక చట్టం అవసరమని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయవ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే న్యాయవాదులకు భద్రత అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఈ నెల 24న హైదరాబాద్ చేరుకుని అడ్వకేట్ జనరల్, లా సెక్రటరీతో పాటు ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రాలు సమర్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి కొప్పు కృష్ణ, లైబ్రరీ కార్యదర్శి వసుప్పుల మల్లేష్, క్రీడా కార్యదర్శి ఏ.శేఖర్, సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, చిందం కృష్ణయ్యతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

**పాదయాత్రకు పోలీసుల అడ్డంకి**
ఈరోజు ఆమనగల్లు పట్టణం నుంచి హైదరాబాద్ 'చలో సెక్రటేరియట్' పాదయాత్రగా బయలుదేరిన న్యాయవాదులను ప్రభుత్వం ఒత్తిడి మేరకు పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో అయ్యసాగర్ వద్ద పాదయాత్రను నిలిపివేసి న్యాయవాదులను అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు. న్యాయవాదుల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని బార్ అసోసియేషన్ నేతలు స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదేనని ఆమె పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం



**అమ్రాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అమ్రాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్రాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన చిగుర్ల కోటయ్య, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన రాజారాం గౌడ్లను అచ్చంపేట తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్ శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతల రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశానుసారం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

# రాజీవ్ నగర్‌లో గుండ్ల కుమారస్వామి సన్మానం



**బోడుప్పల్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రేటర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో సోమవారం నాడు డబుల్ బెడ్రూం కమిటీ సభ్యులు గుండ్ల కుమారస్వామి సీతంపేట్ గ్రామం 10వ వార్డు సభ్యునిగా గెలుపొందిన సందర్భంగా ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి దానగాళ్ల అనిత యాదగిరి చేతుల మీదుగా కుమారస్వామికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా దానగాళ్ల యాదగిరి మాట్లాడుతూ కుమారస్వామి తనకు అత్యంత సానిహితుడు అని, సమాజంలో జరుగుతున్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన పత్రికా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ఉంటారని అన్నారు. ఆయన గెలిచిన తరువాత సీతంపేట్ గ్రామం 10వ వార్డుకు కావలసిన మౌలిక వసతులను కల్పించి ఆదర్శ వార్డుగా నిలిపే ప్రయత్నం చేయాలని అభిప్రాయపడ్డారు. పాత్రికేయులు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ, కుమారస్వామి గత రెండు సంవత్సరాలుగా తనకు పరిచయం అని, బోడుప్పల్‌లోని డబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక వసతుల విషయంలో ఒక విలేకరిగా ఆయన పోషించిన పాత్ర మరపురానిదని అన్నారు. విలేకరులు కూడా రాజకీయ రంగంలో రాణించగలరని కుమారస్వామి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దానగాళ్ల యాదగిరి, నత్తి దర్శన్, డివిజన్ అధ్యక్షులు గోపురాములు, డబుల్ బెడ్రూం గౌరవ అధ్యక్షులు అన్నం దాసు బిక్షపతి, అధ్యక్షులు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తుక్కోజీ అమరేందర్, సలహాదారులు రాజగోపాల్, సతీష్ కుమార్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌ను పట్టణ గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

- -కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలి
- -ముఖ్య అతిథులు ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి,ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే - కసిరెడ్డి నారాయణరెడ్డి
- -కడ్తాల్‌ను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం
- - సర్పంచ్ రాయికంటి బిక్షపతి









**కడ్తాల్, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
కడ్తాల్ పట్టణ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయికంటి బిక్షపతి, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి పాల్గొని, నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి ముఖ్యంగా కావలసిన ప్రభుత్వ హాస్పిటల్, జూనియర్ కళాశాల, ప్రయాణికుల బస్టాండ్ వంటివి ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డ్స్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాలన్నీ కడ్తాల్ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కడ్తాల్ పట్టణ అభివృద్ధికి రాబోయే రోజుల్లో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసమే ఈ ఘన విజయం అని పేర్కొన్నారు. సర్పంచ్ రాయికంటి బిక్షపతి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కడ్తాల్ పట్టణ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు అనుగుణంగా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. వార్డు సభ్యులందరి సమిష్టి సహకారంతో కడ్తాల్ పట్టణాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 14 వార్డుల జనరల్ అభ్యర్థులు, మహిళల పెరుమాళ్ల లక్ష్మమ్మ మల్లయ్య, నూర్జహాన్ బేగం జాంగిర్ బాబా, కర్రోళ్ల కృష్ణవేణి రమేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, చేగురి మమత మహేష్, భానుకిరణ్, కొప్పు వసంత, దుడ్డు పులమ్మ, గణేష్ గౌడ్, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, విజయ్ రాథోడ్, రవికుమార్ నాయక్, మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, సేవాదల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, చెందోజి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, మాలే మల్లేష్, జహంగీర్ బాబా, రామచంద్రనాయక్, బుచ్చయ్య, కృష్ణ, మల్లయ్య, శ్రీను, చేగురి మహేష్, రమేష్, నరేష్ నాయక్, ఇమ్రాన్ బాబా, కాల వెంకటేష్, మంకీ మహేష్, రాజేందర్ గౌడ్, మోగిల మహేష్, శ్రీకాంత్, మహేష్, నరేష్, సోమరాజు సందీప్, వినీల్ నాయక్, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్, మల్లేష్, రాఘవులు నరసింహ, రాజు, రవీందర్, పత్య నాయక్, జంగయ్య, చంద్రయ్య, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



**మంచిర్యాల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా కలెక్టర్, పలువురు అధికారులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు చాతరాజుల దుర్గాప్రసాద్, గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి నూతన సర్పంచ్ ముచర్ల సుగుణ బాధ్యతలు స్వీకరణ



**యాచారం , డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మేడిపల్లి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. కొత్తగా ఎన్నికైన మేడిపల్లి - నక్కర్త గ్రామంలో నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. మేడిపల్లి స్పెషల్ ఆఫీసర్ సర్పంచ్ ముచర్ల సుగుణ , ఉపసర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి మరియు 11మంది వార్డ్ సభ్యులతో రాజ్యాంగం సాక్షిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి , మాజీ ప్రజప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నూతన గ్రామ సర్పంచుల ప్రమాణ స్వీకార వేడుకలు





**రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఇబ్రహీంపట్నం , మంచాల, యాచారం మండలల్లో నూతనంగా ఎన్నికైన బిఆర్ఏస్ పార్టీ సర్పంచుల, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల నేడు ప్రమాణ స్వికారం చేసారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ఎస్ సర్పంచ్ ప్రమాణ స్వీకారానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇతర నాయకులు నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.

# చీపునుంతల గ్రామ సర్పంచ్‌గా గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న ప్రమాణ స్వీకారం

**చీపునుంతల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వ్యాఖ్య**







**తలకొండపల్లి, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న సర్పంచ్‌గా భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా భారత రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తూ గ్రామంలోని ప్రతి సమస్యకు ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యంగా చీపునుంతల గ్రామాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు, గత పాలకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వంగూరులో సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం

- ఘన సన్మానం



**వంగూరు, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వంగూరు మండల కేంద్రంలో సోమవారం నాడు నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌గా ఎన్నికైన పూర్గుల యాదయ్య, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన భాస్కర్, వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాద మోని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు, రజియా ఖాన్, హమీద్, జయప్రసాద్ రావు, మీసాల స్వామి, గాఫూర్, జనార్దన్, నరందర్ గౌడ్, పర్వతాలు, జహంగీర్, కృష్ణ, సైదులు, శ్రీను, దశరథ, కమలాకర్, జంగయ్య, నందు మలేష్, శ్రీను, కొండల్, రామస్వామి, కుర్మయ్యా తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదిరిన కొత్త సర్పంచులు



**కడ్తాల్, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఇటీవల ఎన్నికైన కొత్త సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామ పంచాయితీలలో కొలువుదిరారు. గ్రామాల్లో చేపట్టబోయే పనులు, తదితర వాటి పరిస్కారమే ధ్యేయంగా కృషి చేసేందుకు ప్రణాళిక రూపొందిచారు. కొత్తగా కొలువుదిరిన ప్రజా ప్రతినిధులను పలువురు శాలువాలు, పూల మాలలతో సత్కరించారు.

# కుబ్యతాండలో ఘనంగా సర్పంచ్ ప్రమాణస్వీకారం



**మాడుగుల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాడుగుల మండలంలోని కుబ్యతాండ గ్రామపంచాయతీలో సోమవారం నాడు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. భారీ మెజారిటీ (694 ఓట్లు)తో సర్పంచ్‌గా ఎన్నికైన నేనావత్ దేవి–దేవరాజ్, ఉపసర్పంచ్‌గా బాషా నాయక్ ప్రమాణం చేశారు. వార్డు సభ్యులుగా నేనావత్ శ్రీను (1వ వార్డు), నేనావత్ లక్ష్మణ్ (2వ వార్డు), పార్వతి (3వ వార్డు), మోహన్ (4వ వార్డు), బాషా నాయక్ (5వ వార్డు), నేనావత్ మౌనిక (6వ వార్డు), నేనావత్ జంగి (7వ వార్డు), నేనావత్ కోమటి (8వ వార్డు) ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ ఇ. శివకుమార్, జి. మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుబ్యతాండ మాజీ ఎంపీటీసీ గోపీనాయక్, మాజీ ఉపసర్పంచ్ కుబ్య నాయక్, బావోజి బోద్య నాయక్, అనీల్ నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ సర్పంచ్ సన్మానం



**కొత్తపల్లి మండలం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎలగందల్ గ్రామ సర్పంచ్ నిమ్మల అంజయ్య, ఉపసర్పంచ్ గసికంటి కుమార్‌ను షాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఘనంగా అమ్రాబాద్ సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**అమ్రాబాద్, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** అమ్రాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఎంపీడీవో లింగమయ్య మరియు మండల కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఎఐసిసి పరిశీలకులు, జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అమ్రాబాద్ మేజర్ గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ చిగుర్ల కోటయ్య, ఉపసర్పంచ్ నోముల రాజారాం గౌడ్, 14 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ చిగుర్ల కోటయ్య మాట్లాడుతూ, "మన కాంగ్రెస్ పార్టీపై, నాపై నమ్మకం ఉంచిన గ్రామ ఓటర్లకు నా కృతజ్ఞతలు. గ్రామ స్వరాజ్యం రావాలని, అధికారం సామాన్యుడికి దక్కాలని కలలుగన్న పార్టీ మన కాంగ్రెస్ పార్టీ. రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి అందరి కోసం. నన్ను నమ్మిన వారు, నమ్మని వారు అనే



తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నేను జవాబుదారీగా ఉంటాను. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను" అని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను క్రమం తప్పకుండా సమీక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. "ప్రతి పైసా గ్రామాభివృద్ధి కోసమే ఖర్చు చేస్తాను. అవినీతికి తావు ఇవ్వను" అని స్పష్టం చేశారు. డిప్యూటీ సర్పంచ్ రాజారాం గౌడ్ మాట్లాడుతూ, "గ్రామంలో మంచినీరు, పారిశుద్ధ్య సమస్యలను ఎల్లప్పుడూ పరిష్కరిస్తాం. బొడ్రాయి పండుగను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ముందుగానే తేదీ నిర్ణయిస్తాం. మైనార్టీలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాలలింగం గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్ తిరుపతయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ప్రణీత రఘురాం, మాజీ ఉపసర్పంచ్ జాంగిర్ తిరుమలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ నిరంజన్, మహిళా అధ్యక్షురాలు బలమని ముఖ్బుల్, నోముల సురేష్, మైనార్టీ అధ్యక్షులు గులాంబస్తగీర్, నాయకులు సర్దార్ అక్బాల్, ఇస్మాయిల్, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అందుగుల గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**మాడుగుల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మాడుగుల మండల పరిధిలోని అందుగుల గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతులపల్లి శ్రీనివాస్ సర్పంచ్‌గా, పందుల వెంకట్ గౌడ్ ఉపసర్పంచ్‌గా ప్రమాణం చేశారు. పాలక మండలి సభ్యులుగా సీత వేణుగోపాల్, కొప్పుల శంకర్ గౌడ్, పోలే రాములమ్మ, కొప్పుల బుజ్జమ్మ గౌడ్ (హోలియా), రమణంపల్లి రమేష్, పోతులపల్లి యాదమ్మ, మార్పకుల రమేష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "గ్రామంలో పారదర్శక పాలన అందిస్తాం. ప్రజల సమస్యలను విడుదలవారీగా పరిష్కరించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం" అని తెలిపారు. పాలక మండలి




సభ్యులు కూడా గ్రామ ప్రజలకు సమగ్ర సేవలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్రి ముత్తమ్మ మైబయ్య, సీనియర్ నాయకులు బైకని వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్ గౌడ్, పెద్దవూర సైదులు, పోతురాజు లింగయ్య యాదవ్, కొప్పుల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల వెంకటయ్య యాదవ్, సలీమ్, సీత అంజయ్య, జహంగీర్, కొప్పుల దశరథం గౌడ్, సీత బిక్షం, సీత అంజయ్య (తీన్మార్ అంజన్న), పోతులపల్లి లాలయ్య, ఎన్నమల్ల రమేష్, వూరే నర్సింహులు, బైకని తిరుపతయ్య యాదవ్, కొప్పుల లక్ష్మణ్ గౌడ్, ఏటెల్లి శ్రీశైలం యాదవ్, ఇస్మాయిల్, వూరే మల్లికార్జున్, వూరే రమేష్, శివ, శ్రీకాంత్ (లడ్డు), గణేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తీదేడు గ్రామ సర్పంచ్ గా ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

-భారి విజయోత్సవ ర్యాలీ తీసిన తీదేడు గ్రామ బిఆర్ఎస్ బిజెపి టిడిపి మిత్ర పక్షాల నేతలు .

- ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి
- తీదేడు గ్రామ సర్పంచ్

**దేవరకొండ డిసెంబర్ 22.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం లో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తీదేడు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ అన్నారు. సోమవారం తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ఘనంగా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహాకరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు. అనంతరం గ్రామ ప్రజలు



సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి ని మరియు గ్రామ పాలక వర్గం సభ్యులకు శాలువాలతో పూల మాలలతో ఘనంగాసన్మానించారు. అనంతరం సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, ధరణిపతి రమణారావు, సందె లక్ష్మయ్య, మర్ల యాదయ్య యాదవ్, శివర్ల పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

**అమ్రాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండల కేంద్రంలో సర్పంచ్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీడీవో లింగమయ్య, కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ చిగుర్ల కోటయ్య, ఉపసర్పంచ్ నోముల రాజారాం గౌడ్, 14 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ కోటయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని



నిలబెట్టుకుంటానని, రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి అందరి కోసం అని స్పష్టం చేశారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై క్రమం తప్పకుండా సమీక్ష చేస్తానని, ప్రతి పైసా గ్రామాభివృద్ధికే ఖర్చు చేస్తానని తెలిపారు. ఉపసర్పంచ్ రాజారాం గౌడ్ మంచినీరు, పారిశుద్ధ్య సమస్యలను ఎల్లప్పుడూ పరిష్కరిస్తామని, బొడ్రాయి పండుగను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ముందుగానే తేదీ నిర్ణయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధ్యాన మహాయాగం






## పిరమిడ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ద్యానులు

**కడ్తాల్, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో అధ్భుతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో రెండో రోజు నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం అందరినీ అకట్టున్నాయి. యోగా మాస్టర్ వెంకటేశ్ బృందం యోగాసనాలను అధ్భుతంగా ప్రదర్శించి యోగాపై ధ్యానులకు చక్కటి అవగాహన కల్పించారు. అనంతర యోగాతో కలుగు లాభాలను వివరించారు. అనంతరం మాస్టర్లు చైతన్య, తేజలు వేధపఠనం చక్కగా గావించి ధ్యానులకు మంచి వేదజ్ఞానం అందించారు. ఆ తర్వాత పండిత్ సంజయ్ సింగ్ బృందం సంగీత నాధ ధ్యానం ఎంతో అధ్భుతంగా నిర్వహించి ధ్యానులను ఆనందంలో ఒలలాడించారు. ఈ అఖండ సామూహిక ధ్యానంలో ధ్యానులు మూడు గంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యానం చేసి చక్కటి అనుభూతికి లోనయ్యారు. పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రదర్శిస్తున్న ఏవీలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. పత్రీజ ధ్యాన మహాయాగంలో ఉత్తర అమెరికాలో నిర్మిస్తున్న ఓమేగా పిరమిడ్, రంగారెడ్డి జిల్లా నాగార్జునసాగర్ కు సమీపాన



గల శ్రీతిరుమలనాధపిరమిడ్ నాధ ధ్యానమహాక్షేత్రం, హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ లో గల గురుస్థాన్, మహబూబ్ నగర్ జిల్లా బసవాయిపల్లిలో గల సైలెంట్ వ్యాలీ, ద్రోణగిరి పర్వత శ్రేణుల్లో గల మహావతార్ బాబాజీ పిరమిడ్ ఏవీలను ప్రదర్శించారు. అనంతరం పిరమిడ్ నిర్వాహకులు తాము చేస్తున్న ధ్యాన, యజ్ఞ కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. పత్రీజీ ధ్యాన మహాయాగంలో నిర్వహిస్తున్న జ్ఞాన సభ కార్యక్రమం అత్యంత జ్ఞానదాయకంగా, ఆహ్లాదకరంగా కొనసాగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు జి.సి బాలాజీ, నరేంద్రఆసూరీ, రేవతి, కరి శివ, వల్లూరి శివరామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జన సాంగత్యం అనే అంశం గురించి విపులంగా చర్చించారు. సజ్జన సాంగత్యం అంటే ఏమిటీ, ఎందుకు చేయాలి? సజ్జన సాంగత్యం వలన భయాలు ఎలా పోతాయి? అనే విషయాల గురించి వక్తలు చక్కగా వివరించారు .ఈ భవనసాగరం నుంచే దాటించే నౌక, సజ్జన సాంగత్యం అని స్పష్టం చేసారు. అలాగే సజ్జన సాంగత్యం ద్వారా మనుసు, బుద్ది చైతన్యవంతం అవుతాయని తెలియజేసి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు.రోజు ప్రదర్శిస్తున్న బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశాలు ధ్యానులకు విశేషమైన జ్ఞానాన్ని అందిస్తున్నాయి. ధ్యానులు ఎంతో శ్రద్ధగా బ్రహ్మర్షి పత్రీజీ సందేశాలను ఆలకించి అనంతమైన జ్ఞానాన్ని, ఆనందాన్ని పొందుతున్నారు.పత్రీజీ ధ్యాన మహాయాగం ధ్యానులకు చక్కటి వినోదాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో రెండో రోజు అనంతపురంకు చెందిన ఆనంతలక్ష్మీ బృందం తమ గానమాధుర్యంతో అందరినీ అకట్టుకున్నారు. అన్నమయ్య కీర్తనలు, అలాగే బ్రహ్మర్షి పత్రీజీ పై రూపొందించిన పాటలను అధ్భుతంగా ఆలపించి అలరించారు. అనంతరం వేణు బృందం కొత్తమతల్లి కోలాటం నృత్యాన్ని ఎంతో అధ్భుతంగా ప్రదర్శించి ధ్యానులకు మంచి వినోదాన్ని పంచారు.

## నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ ,డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సోమవారం జిల్లా వ్యాప్తంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు గ్రామాభివృద్ధే లక్ష్యంగా కొత్త ఉత్సాహంతో పనిచేయాలని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగించాలని గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన పాలకులు గ్రామం కోసం అంకితభావంతో పనిచేయాలి రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు నూతన పాలకవర్గం నాయకత్వంలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగాలని ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో గ్రామాల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## ఎర్రారం గ్రామ సర్పంచిగా బొడ్డుపల్లి వరుసాల ప్రమాణ స్వీకారం



**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండలంలో ని ఎర్రారం గ్రామ నూతన సర్పంచిగా బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య ఉప సర్పంచ్ గా నాజియా బేగం వారితోపాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేసినారు ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య మాట్లాడుతూగ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామంలో వీధి వీధినా సిసి రోడ్లు వేయిస్తానని మొదటి సంతకం చేసినారు. అనంతరం సర్పంచును ఉప సర్పంచ్ ను వార్డ్ మెంబర్లను నాయకులు ఘనంగా సన్మానించిన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ రావు , చిన్న ఇద్దయ్య, అక్రమ్ ,గోరటి కృష్ణ వర్మ, షకీల్, గోరటి సాయికుమార్ ,పంచాయత్ సెక్రెటరీ హరి ,సనఉల్లా షఫీవుల, గులాం హుస్సేన్, జాంగిర్ బాబా ,వార్డ్ మెంబర్స్ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

### -ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా ప్రజా పాలన చేద్దాం





**నల్లగొండ, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సోమవారం రోజు దోరేపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ బక్క ఎల్లమ్మ, ఉప సర్పంచ్ మారగాని నిర్మల -నరేష్ మరియు వార్డ్ నెంబర్ల్ గా దాసరి లక్ష్మీ, దాసరి పరమేశ ,దాసరి అంజమ్మ, అయితగాని రాజు, ఏమి రెడ్డి రవీందర్ రెడ్డి ,గాజుల సాగర్, గాజుల మారయ్య చే ప్రత్యేక అధికారి జితేందర్ కార్యదర్శి గణేష్ లు గ్రామపంచాయతీలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు ప్రమాణ స్వీకారానికి ముందు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి ఎజెండాతో కూడిన రిజిస్టర్ ల లోసంతకాలు చేయించారు ప్రభుత్వ ప్రమాణ పత్రాన్ని ప్రత్యేక అధికారి చదివి ప్రమాణ స్వీకారం చేయించారు గ్రామపంచాయతీలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికారికంగా కొలువుదీరిన పాలకవర్గం పదవీకాలం పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుకూలంగా పాలకవర్గ అధికారాలు అమల్లోకి వచ్చాయి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందేలా కృషి చేస్తామని తమను అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశానికి హాజరై నూతన పాలకవర్గాన్ని సన్మానించారు.

## పిట్టల ఎల్లయ్య పల్లె పాలకవర్గానికి బీసీ సంక్షేమ సంఘం సన్మానం

**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్, ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ కందుల అశోక్ పటేల్ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పుష్పగుచ్ఛాలు అందించి,



శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అశోక్ పటేల్ మాట్లాడుతూ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గ్రామ అభివృద్ధికి నాంది పలికే శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి రంగాలను మెరుగుపరచాలని సూచించారు. సర్పంచ్ పిట్టల రవికుమార్ గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మహాత్మ జ్యోతిరావు పూలే పేరు పెట్టాలి

**- సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.**



**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మహాత్మా జ్యోతిరావు పూలే పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరినారు.ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేస్తూ ఉపాధి హక్కును హరించే జి- రాం-జీ బిల్లు ఆమోదం కేంద్ర ప్రభుత్వం అనే నూతన బిల్లు పార్లమెంట్లో ఆమోదించడం గ్రామీణ పేదలు వ్యవసాయ కార్మికులు కూలీలు ఈ పథకాన్ని చట్టం నుంచి పాలసీగా మార్చడం సరైనది కాదని అన్నారు.ఇది చాలామంది ఉద్యమకారుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని జీవనోపాధి దృశ్య ఏర్పాటు చేసినటువంటి పథకం దీన్ని చట్టం నుంచి పాలసీగా మార్చడం సరైనది కాదని మీ పథకానికి మహాత్మా జ్యోతిరావు పూలే పేరును కేంద్ర ప్రభుత్వం పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సొల్లేటి భాస్కరాచారి,రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్వర్లు, రెడ్డి యాదయ్య, పెరికేటి శ్రీనివాస చారి, భీమగోని శివ గౌడ్,రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ గా చాట్ల రమాదేవిరాములు ప్రమాణ స్వీకారం

-గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించాలి.
-తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు.




**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

తెలుగుపల్లి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవి రాములు అన్నారు.సోమవారం తెలుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో చాట్ల రమాదేవి రాములు ఘనంగా ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో పక్షపాతం లేకుండా వ్యవహరిస్తమన్నారు.అనంతరం గ్రామ ప్రజలు సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు ని మరియు గ్రామ పాలక వర్గం సభ్యులకు శాలువాలతో పూల మాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం సర్పంచ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,దంతం బాలరాజు,ఏకుల పర్వతాలు,ఏశామోని లింగయ్య, మైనంపల్లి ప్రవీణ్,పెరుమల్ల దర్మయ్య,ఇమ్మారసు వెంకటయ్య,దగ్గు రమేష్,ఇమ్మారసు యాదగిరి,నూనె గోపాల్,బొడ్డుపల్లి అనిల్,చాట్ల శంకర్,ఎట్టెల్లి వినోద్,ఇమ్మరసు శ్రీను,నాయకులు తదితరులున్నారు.

# విజ్ఞానం, సాంకేతికత -ఆర్థిక అభివృద్ధికి గణితం కీలకం


గంగవరం రామకృష్ణారెడ్డి




**వనపర్తి,డిసెంబర్ 22( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని తపస్వి స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు గంగవరం రామకృష్ణారెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. భారత గణిత శాస్త్ర మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. గణితం మన దైనందిన జీవితంతో పాటు విజ్ఞానం, సాంకేతికత, ఆర్థిక అభివృద్ధికి పునాదిగా నిలుస్తోందన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, స్వప్న, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# పుస్తకపఠనమే వ్యక్తిత్వవికాసానికి నాంది

## (హైదరాబాద్ 38వ నేషనల్ బుక్ ఫెయిర్ డిసెంబర్ 19-29 సందర్భంగా)










పుస్తకపఠనం ద్వారా జ్ఞానం పెరగడం,జ్ఞాపకశక్తి మెరుగుపడటం,ఒత్తిడి తగ్గడం,సృజనాత్మకత, ఊహాశక్తి వృద్ధిచెందడం, మానసిక ప్రశాంతతను కలిగిస్తూ మానిషికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకునేలా చేసి దానికితగిన పరిష్కారమార్గం సూచిస్తుంది. స్వాతంత్ర్యసమరయోధులలో చాలామంది ఉన్నతచదువులు చదవడానికి విదేశాలకు వెళ్ళి గ్రంథాలయాలలో పుస్తకపఠనం ద్వారా ప్రపంచ చరిత్ర,వివిధ దేశాలలో జరుగుతున్న పాలన,ప్రత్యేకంగా మనదేశంలో అప్పుడు జరుగుతున్న వాస్తవపరిస్థితిని తెలుసుకోవడానికి ఎంతగానో దోహదబడి,స్వాత్రంత్యోద్యమానికి గట్టి పునాదులు వేయడానికి ఉపయోగపడిందని చెప్పడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.ప్రసారమాధ్యమాలు తక్కువగానున్న సందర్భాలలో,యావత్తు ప్రజానీకానికి వాస్తవ పరిస్థితులను తెలియజేయడానికి,సమస్యల పరిష్కారానికి,మానవ హక్కులను పొందటానికి,అందరిలో దేశభక్తిని రంగడించి పోయడానికి,ఉద్యమానికి ఉత్తేజితులను చేయడానికి,రాత్రిబడుల ద్వారా అక్షరాస్యులను చేసి,వివిధరకాల పుస్తకాలను ముద్రించి గ్రంథాలయాల ద్వారా వారిని ఉద్యమాలపట్ల ఆకర్షితులను చేసిందనడంలో నిజంలేకపోలేదు .అంతెందుకు స్వాతంత్ర్యానంతరం దేశానికి ఆత్మలాంటిదైనా రాజ్యాంగ రూపకల్పనలో విదేశీ రాజ్యాంగాలను చదివి,అర్థంచేసుకోని దృఢమైన అతిపెద్ద లిఖితరాజ్యాంగాన్ని రచించుకోవడానికి పఠనం ఎంతగానో ఉపకరించిందని చెప్పవచ్చు.

ప్రస్తుతం ఈ పోటీ ప్రపంచంలో ఎవ్వరికివారు తమస్వంత ప్రయోజనాలనిమిత్తం పరిగెడుతున్న సందర్భంలో పుస్తక పఠనానికంతా మక్కువ చూపడంలేదన్నది వాస్తవం.ఏదో తీరిక సమయాలలో అంతర్జాలనుపయోగించి చూడటం లేదా సామాజికమాధ్యమాలలో పోస్ట్ చేసిన సమాచారాన్ని చదివి పలువురితో పంచుకోవడం జరుగుతుంది.కానీ అందులో వాస్తవ,అవాస్తవాలను గ్రహించలేని పరిస్థితి దాపురిస్తుందనడంలో ఎలాంటి అబద్ధంలేదు.వాస్తవిక సమాజంలో నేడు అమలవుతున్న ప్రతి అంశం ఇప్పుడేమి సృష్టించబడలేదు.అంతా చరిత్రానుసారంగా వస్తున్నదే.వాటికి ఎందరో మహానుభావులు రచించిన చారిత్రిక పుస్తకాలే సజీవ సాక్ష్యాలుగా చెప్పవచ్చు.అందుకే పుస్తక పఠనం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోని వాస్తవిక పరిస్థితులతో సరిపోల్చుతూ ఇతరులతో పంచుకుంటే మేలుజరిగే అవకాశముంటుంది.అలాగే మన ఆలోచన సరళిలో మార్పు వస్తుంది.అలాగే పలువురిని సమాజంపట్లా ఉత్తేజితులను చేసే వీలుంటుంది. పుస్తకాలు జీవితంలో చీకటిని తొలగించి వెలుగునింపే దీపాలు లాంటివి,అవి మనిషియొక్క ఆలోచనలను మార్చి,మనుషులను ఉన్నతస్థాయికి తీసుకువెళ్తాయి.జీవితంలో రాణించడానికి అవసరమైన జ్ఞానాన్ని,నైపుణ్యాలను అందించే ఒక శక్తివంతమైన సాధనం.క్లిష్టమైన సమస్యలకు సులభంగా పరిష్కారాలు కనుగొనడానికి,విభిన్నంగా ఆలోచించడానికి తోడ్పడుతుంది.అందుకే 'పుస్తకాలు దీపాలవంటివి.వాటి వెలుతురు మనోమాలిన్యమనే చీకటిని తొలగిస్తుంది' అంటారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్.అలాగే "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో" దీనర్థం మంచి దుస్తులు లేకపోయినా ఫర్వాలేదు,కానీ జ్ఞానాన్నిపెంచే పుస్తకం తప్పనిసరిగా కొనుక్కోవాలి,పుస్తకాలు అజ్ఞానాన్ని తొలగించి జీవితానికి వెలుగునిస్తాయని ప్రఖ్యాత సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు సెలవిచ్చారంటే మంచి పుస్తకపఠనం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. "పుస్తకాలు చదవడం అంటే కేవలం పాఠశాల, కాలేజీలలో అకాడమిక్ పుస్తకాలు చదివి ఉద్యోగాలు పొందడం కాదు"అలాకాకుండా జీవితానికి అవసరమైన జ్ఞానాన్ని,అనుభవాన్ని,వివేకాన్ని,వికాసాన్ని ఇచ్చే ఒక గొప్ప సాధనం అని,అది మనిషియొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడమే గాకుండా స్ఫూర్తిని నింపి,లోకజ్ఞానంతోపాటు మంచి ఆలోచనలను రేకెత్తిస్తూ,మనసుకి శాంతినిస్తాయి.అలాగే గొప్పవారి జీవితాలను తెలుసుకునే అవకాశం కల్పిస్తూ వారి అడుగుజాడల్లో నడవడానికి దోహదబడుతుంది.

ప్రస్తుతం విద్యార్థులు,యువత అంతా అంతర్జాలాన్ని ఉపయోగించుకోని సామాజికమాధ్యమాలతో విలువైన సమయాన్నీ,కాలాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది.ఇప్పటికైనా తల్లిదండ్రులు, మేధావులు ఈ విషయం పట్లా ఆలోచించకపోతే భవిష్యత్తులో దుష్ఫలితాలను పొందే అవకాశముంటుంది. కావున క్రమంగా సమాజంలో మార్పు రావాలంటే వీటి ప్రాధాన్యత విడమరిచి అందరికర్థమయ్యే పద్దతిలో వివరించాల్సిన బాధ్యత ప్రతి మేధావిపైన ఎంతైనా ఉన్నది.సమాజంలోని రచయితలు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు ,మేధావివర్గం, సామాజికవేత్తలు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,ఉద్యోగులు,పెద్దలందరూ పూనుకోని పాలకుల సహకారంతో ప్రతిగ్రామంలో గ్రంథాలయఏర్పాటుకు తమమద్దతును ప్రకటించి,ఆచరణలో సాధ్యమవ్వడానికి తగిన సూచనలు,సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతసమాజంలో యువత ఎవరికివారు ఎంతో మేధావులమని భావించుకుంటారు.అదే మేధావితనంతో గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి కొన్నిక్షణాలు ఆలోచిస్తే,ఎవ్వరి సహకారం లేకుండానే గ్రామంలో గ్రంథాలయం ఏర్పడి ఎందరి జీవితాలకో వెలుగునిస్తుంది.గ్రంథాలయముంటే రోజంతా పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన అవసరం లేదు.ఎవ్వరికివారు తీరిక సమయాలలో కొంతసమయాన్నీ కేటాయిస్తేచాలు జ్ఞానబాండాగారం నుంచి ఎంతోకొంత జ్ఞానాన్నిపొంది వెళ్ళవచ్చు.అందులోని పరమార్థాన్ని గ్రహించినప్పుడు సమాజంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు రావడానికి దోహదబడుతుంది.కావున ప్రాథమికపాఠశాల స్థాయి నుండీయే పిల్లలకు పుస్తకాలపై ఆసక్తి కలిగేవిదంగా చిన్నచిన్న బొమ్మలతోకూడిన కథలపుస్తకాలు చదివేవిదంగా చర్యలు తీసుకుంటూ,ప్రతిగ్రామంలో పాఠశాలకు అనుబందంగా ఒక చిన్న గ్రంథాలయం ఏర్పాటుచేసుకొని వివిధ దినపత్రికలు,పుస్తకాలను గ్రామప్రజలకు,విద్యార్థులకు,యువతకు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం మరియు గ్రామపెద్దలు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. హైదరాబాద్ లో 38వ నేషనల్ బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుంచి 29 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో జరగుతుంది.ప్రాంగణానికి ప్రకృతికవి అందెశ్రీ పేరును,ప్రధాన వేదికకు అనిశెట్టి రజిత పేరును,పుస్తకాల ఆవిష్కరణ వేదికకు కొంపల్లి వెంకట్ గౌడ్ పేరును పెట్టడం హర్షణీయం.ఇందులో 365 స్టాల్స్‌తో బుక్ ఫెయిర్ ఏర్పాటుచేసి మధ్యాహ్నం ఒంటిగంట నుండి రాత్రి తొమ్మిది గంటలవరకు 17రాష్ట్రాలకు చెందిన 13భాషలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటూ,సందర్శకులను ఆకట్టుకోవడానికి ప్రధాన వేదిక ఎదురుగా చార్మినార్ మోడల్ సెల్ఫీ స్పాట్‌ను ఏర్పాటు చేయడం,పుస్తకపఠనంతో పాటు తెలంగాణ రుచులను ఆస్వాదించేందుకు నాణ్యమైన ఆహారంతో ఫుడ్ కోర్టులను,చిన్నపిల్లల కోసం 'కిడ్స్ ప్లే ఏరియా',తల్లిదండ్రులు కూర్చోవడానికి సిట్టింగ్ గ్యాలరీలు ఏర్పాటుచేయడం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయని చెప్పవచ్చు.కేవలం పుస్తకాలే కాకుండా ప్రతిరోజూ మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు బాలోత్సవ్ పేరుతో చిన్నారుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గమనార్హం.కావున 38 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరు తీసుకోవాలని ఆశిద్దాం.

**వ్యాసకర్త**

**డా.పోలం సైదులు,**
**తిరుమలగిరి,వంగూర్ మండలం.**
**9441930361.**



# గోనబోయినపల్లి సర్పంచ్ గామాజీ సైనికుడు వర్కాల బాలనారయణ ప్రమాణ స్వీకారం

**-మీ నమ్మకాన్ని నిలబెడుతా.**



**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇటీవల జరిగిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 425 ఓట్లతో విజయం సాధించారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ మధుసూదనరావు అధ్యక్షతన మాజీ సైనికుడు వర్కాల బాలనారయణ సర్పంచ్ గా,బద్దెల బాల లింగయ్య ఉప సర్పంచ్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఆయన తో పాటు 10 వార్డుల సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా బాలనారాయణ మాట్లాడుతూ గోన బోయినపల్లి సీనియర్ నాయకుడు డిండి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్ సహకారంతో 55 సంవత్సరాల సుదీర్ఘపోరాటంలో ఆయన ఎంతో కష్టపడి నా విజయానికి తోడ్పడ్డాడు అని ఆయన చేసిన సేవ ప్రజలు నా పై నమ్మకంతో ఈ విజయాన్ని అందించారని అన్నారు.దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నాక ఇంత గొప్ప సువర్ణ అవకాశాన్ని కల్పించారని గ్రామానికి సేవచేసే అదృష్టం బద్దెల శ్రీనివాస్ యాదవ్ సహకారంతో నాకు లభించడం ఒక అదృష్టం గా భావిస్తున్నాను అని అన్నారు.మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం తనకు మద్దతుగా ఉంటుందని వారి సహకరమే నాకు అన్నివేళలా కొండంత బలం ఇస్తుందని అన్నారు.ఆయనతో పాటు ఎన్నికైన 10 మంది వార్డు సభ్యులు కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అధికారులు,వర్కాల బాలనారయణ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ డిండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# డిండి మండల కేంద్రము సర్పంచ్ గా నల్లగంతుల రవి ప్రమాణ స్వీకారం



**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో ఇటివల జరిగిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో త్రిముఖ పోరులో ఇండిపెండెంట్ అభ్యర్థి నల్లగంతుల రవి తన ప్రత్యర్థి పై 333 ఓట్లతో ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా సోమవారం సర్పంచ్ గా నల్లగంతుల రవి ,ఉప సర్పంచ్ మహమ్మద్ కౌసర్ రషీద్, వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ వద్ద ప్రమాణస్వీకారం నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ నల్లగంతుల రవి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల దృష్ట్యా మేనిఫెస్టో తయారు చేశాను ,ఈ మేనిఫెస్టో లో ఉన్న సమస్యలను క్రమబద్ధంగా పూర్తి చేస్తానని గ్రామ ప్రజాముకంగా హామీ ఇస్తున్నాను అని,ప్రతి వార్డులలో వున్నా సమస్యలను వార్డు మెంబర్లు తమ దృష్టికి తీసుకువచ్చి కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అందుకోసం మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు తమకు సహకరించాలని అన్నారు. అనంతరం యువతను నమ్మి అవకాశం ఇచ్చిన ప్రజానికానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్

**సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోర్ర చందు నాయక్.**



**దేవరకొండ డిసెంబర్ 22. (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేవరకొండ నియోజకవర్గం కోర్ర తండ గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకరానికి ముఖ్యఅతిథిగా బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ తో పాటు గ్రామ పెద్దలు సాయిరాం నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్ర శంకర్ నాయక్ మరియు కోర్ర తండా గ్రామపంచాయతీ వివిధ తండా పెద్దలు పాల్గొన్నారు. అనంతరం కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ,నూతనగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవ చేయాలన్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చూడాలని అన్నారు .సర్పంచ్ ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులు హాజరైన వారికి సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు కలిసి చందు నాయక్ శంకర్ నాయక్ బిచ్చ నాయకు కు శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు

# కురవిలో గణిత దినోత్సవం ఘనంగా



**మహబూబాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ వేడుకను నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండోజు నరసింహాచారి, బొంగాని మల్లికార్జున్ విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో వెంపటి విజయ్ రాజ్, దైద వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రత్నమాల శ్యామలాదేవి, వీరభద్రం, యాకమ్మ, ఉదయమ్మ, కళావతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆర్జీలను ఆలస్యం చేయవద్దు

**-ప్రజావాణి ఫిర్యాదులపై కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశం**



**వనపర్తి,డిసెంబర్ 22( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 20 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ



**అడవిదేవులపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అడవిదేవులపల్లి గ్రామంలో సోమవారం నాడు ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 15 మంది లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు.నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కూరాకుల చినరామయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రతి కుటుంబానికి శుభ్ర ఇంధనం అందించడమే ఉజ్వల పథకం లక్ష్యం. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు, మహిళల సౌకర్యానికి ఈ పథకం తోడ్పడుతుంది” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెచ్.పీ గ్యాస్ సిబ్బంది కూరాకుల రవీంద్రనాథ్, గోపగాని హనుమంతు, అల్లాని కోటయ్య, పొదిల వెంకన్న, పసుపులేటి హనుమంతరావు, రాపోలు పుల్లయ్య, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఉజ్వల పథకం ద్వారా లభించిన గ్యాస్ కనెక్షన్లతో ఆనందం వ్యక్తం చేశారు.

# అడవిదేవులపల్లిలో ఘనంగా సర్పంచ్ ప్రమాణస్వీకారం



**అడవిదేవులపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అడవిదేవులపల్లి గ్రామంలో సోమవారం నాడు నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. సర్పంచ్‌గా ఎన్నికైన కూరాకుల చినరామయ్య 14 మంది వార్డు సభ్యులతో కలిసి ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను శాలువా కప్పి సన్మానించారు. గ్రామానికి కావలసిన నిధులను సమకూర్చేందుకు ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.సర్పంచ్ చినరామయ్య మాట్లాడుతూ, “గ్రామంలోని ముఖ్యమైన సమస్యలను తొలుత పరిష్కరిస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. అభివృద్ధి కోసం కృషి చేస్తాను” అని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సర్పంచ్ చినరామయ్య, కూరాకుల రవీంద్రనాథ్, హనుమంతు, వెంకన్న, కోటయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలో బిజెపి నాయకుల పాల్గొనడం



**వరంగల్ జిల్లా, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గం కరీమాబాద్ ప్రాంతంలో హరిహరపుత్ర అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ నీల మల్లేశం, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైరి నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు వంచనగిరి రాజ్ కుమార్, బీజేవైఎం తూర్పు నియోజకవర్గ కన్వీనర్ కార్తీక్ గౌడ్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం ఘనంగా




**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్‌పూర్, జాఫర్‌గూడ, అబ్దుల్లాపూర్ మెట్, బండరావిరాల, చిన్నరావిరాల, కవాడిపల్లి, బలిజగూడ, బాటసింగారం, పిగిలిపూర్, ఇనాంగూడ గ్రామాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు సోమవారం ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా అధికారులు ప్రమాణస్వీకారం నిర్వహించి, అనంతరం నూతన పాలకవర్గంతో తొలి జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ, “మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తాం. గ్రామ సేవకులుగా ప్రజలతో కలసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం” అని హామీ ఇచ్చారు.అలాగే పూర్వ సర్పంచులు, వార్డు సభ్యుల సలహాలు తీసుకొని గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కొలువుదీరిన నూతన సర్పంచులు

**ఎలిగేడు, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల పరిధిలోని 12 గ్రామాల్లో గ్రామ పంచాయతీల ఆవరణలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కొలువుదీరారు. సోమవారం ఆయా గ్రామపంచాయతీలో ఘనంగా జరిగింది. మండల పరిధిలో సర్పంచులుగా
**ఎలిగేడు:** కప్పల ప్రవీణ్,
**నారాయణపల్లె:** రంగు లత, నర్సాపూర్: పల్లెర్ల వెంకటేష్ గౌడ్, రాములపల్లి: సిద్ధి తిరుపతి, ర్యాకల్ దేవ్ పల్లె: మద్దెల రమాదేవి, బుర్హాన్ మియాపేట: గోపు రజిత, సుల్తాన్ **పూర్:** కవ్వంపల్లి బాపయ్య ,లాల పల్లె: ఏలేటి వెంకట్ రెడ్డి ,దూళికట్ట: మారం కొమురయ్య,
**ముప్పిరి తోట:** రామిడి శైలజ,



ఎలిగేడు సర్పంచ్ గా కప్పల ప్రవీణ్ ఉపసర్పంచ్ గా ముంజం నరేష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం

**శివ పల్లె:** దుగ్యాల వాణి,
**లోక పేట:** రాధా గంగ జమున ల తో పాటు 14 మంది ఉపసర్పంచ్ లు 114 వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకరణ చేయించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు సర్పంచులు గా బాధ్యతలు చేపట్టడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన ముగిసింది. అన్ని గ్రామాల్లో ప్రమాణ స్వీకరణ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.





## కడ్తాల్ పిరమిడ్ ఫోటో కబుర్లు..

కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ లో ధ్యాన మహోత్సవాల నేపథ్యంలో పిరమిడ్ లో జరుగుతున్న ధ్యాన సంబురాల చిత్రాలు
మీ నీలగిరి ఎక్స్ ప్రెస్ దిన పత్రికలో...



# వెల్దండలో సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా

**వెల్దండ, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో సోమవారం నాడు నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. సర్పంచ్‌గా ఎన్నికైన మట్ట యాదమ్మ, ఉపసర్పంచ్‌గా మట్ట వెంకటయ్య గౌడ్ ప్రమాణం చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి సోదరులు కృష్ణారెడ్డి, నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ ఆవరణలో మండల ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.




అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వెల్దండ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించిన మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్ ఆ విశ్వాసాన్ని నిలబెట్టాలి" అని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మాజీ సర్పంచ్ ముత్యాలయ్య అడుగుజాడల్లో నడిచి వెల్దండ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్, వెల్దండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, పర్వత్ రెడ్డి, సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, కార్యదర్శి గిరి, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామికి ఘన నివాళి



**ఎలిగేడు, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర మాజీ మంత్రి ప్రత్యేక తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ వెంకటస్వామి కాక గారి 11వ వర్ధంతి సందర్భంగా సోమవారం ధూళికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు కాక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్న ఘనత కాకతీయ దక్కిందని తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన వెంకటస్వామి కాకను తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట మాజీ ఎంపిటిసి గొల్లె భూమేష్ ,మాజీ సర్పంచ్ గొల్లె కావేరి, ఎలిగేడు మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, కాంగ్రెస్ నాయకులు ఇరుగురాల తిరుపతి, మల్లేశం, వంశీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సోమవారం నాడు జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. భారత గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ వేడుకను నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి ఆచార్యులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ భానుజీ రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన గణిత ప్రతిభను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించడమే కాకుండా రామానుజన్ వంటి మహానుభావుల గొప్పతనాన్ని గుర్తు చేస్తాయి" అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులా దేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సుభాష్ చంద్ర రెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు మహా అన్నదానం





**చిక్కడపల్లి, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ కె. సుభాష్ చంద్ర రెడ్డి 21వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్ర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్మృతికి అంకితంగా 700 మంది విద్యార్థులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని కుమారుడు మనోజ్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సుభాష్ చంద్ర రెడ్డికి ఘన నివాళులు అర్పించారు. విద్యారంగానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికి మనోజ్ రెడ్డి చేపడుతున్న సేవలను అభినందించారు. మనోజ్ రెడ్డి ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను 50 మంది విద్యార్థులకు అందిస్తూ విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, లక్ష్మణరావు, శివగౌడ్, రాజశేఖర్, వినయ్, శ్రీనివాసరావు, సుధాకర్, చంద్రతేజ రెడ్డి, ప్రణవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్సీడీసీ సర్వేకు క్రాస్ వెరిఫికేషన్ ఢిల్లీ సెంట్రల్ లెప్రసీ డివిజన్ బృందం పర్యటన





**హైదరాబాద్, డిసెంబర్ 22(నీలగిరి ఎక్స్ ప్రెస్):** లెప్రసీ నిర్మూలన దిశగా చేపట్టిన చర్యల్లో భాగంగా ఢిల్లీ సెంట్రల్ లెప్రసీ డివిజన్‌కు చెందిన డాక్టర్ జగన్‌తో పాటు జాయింట్ డైరెక్టర్ (లెప్రసీ) మరియు వారి బృందం జిల్లాలో పర్యటించి ఎల్సీడీసీ సర్వేకు సంబంధించిన క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే ప్రక్రియ, డేటా సేకరణ విధానం, నమోదు పద్ధతులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తలతో ప్రత్యక్షంగా ఇంటరాక్షన్ నిర్వహించి, వారి అనుభవాలు,



ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. లెప్రసీ గుర్తింపు, ప్రాథమిక లక్షణాలపై అవగాహన, సమాజంలో వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగించే విధానాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పాపారావు, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, మధ్యస్థ స్థాయి ఆరోగ్య సేవల ప్రదాత డాక్టర్ రుద్రమదేవి, ఐఎల్ఈపీ కోఆర్డినేటర్ కామేశ్వర్‌తో పాటు పీఎంఓ, డీపీఎంఓ, నోడల్ పర్సన్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. లెప్రసీ నియంత్రణ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఢిల్లీ బృందం ఈ సందర్భంగా సూచించింది.

# సర్పంచ్ పాలకవర్గం ప్రమాణస్వీకారం



**హుస్నాబాద్ నియోజకవర్గం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సముద్రాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ అట్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింతకింది సింగర్‌తో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఉప్పరపల్లి శ్రీనివాస్, దానవేనిలత రమేష్, పూల పద్మ తిరుపతి, పిల్లి సతీష్, గట్టు శ్రీనివాస్, వేముల జయ కనకయ్య, బైరి మానస సాయి, పిల్లి రజిని శ్రీకాంత్, కానిశెట్టి వీరన్న, శివరాత్రి ఎల్లం, వేల్పుల శ్రీనివాస్ తదితరులు కొత్త పాలకవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రమాణస్వీకారం విజయవంతంగా నిర్వహించారు.

## కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే గంగుల కమలాకర్





**కొత్తపల్లి మండలం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**




: రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఆసిఫ్‌నగర్ (బావుపేట) సర్పంచ్ పెంచాల ఆంజనేయులు, ఉపసర్పంచ్ బుస కరుణాకర్, వార్డు సభ్యులను ఆయన సన్మానించారు. అలాగే నాగులమల్యాల సర్పంచ్ లక్కాకుల చంద్రకళ, ఉపసర్పంచ్ కట్ల వెంకటేష్, బద్దిపల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఉపసర్పంచ్ వైద తిరుపతి మరియు వార్డు సభ్యులను కూడా సన్మాన సభలో అభినందించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఎన్నికల వరకు మాత్రమే పోటీ ఉండాలని, తర్వాతి ఐదు సంవత్సరాలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రోడ్లు, మురికికాలువలు, వీధి లైట్లు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించి ప్రజల మన్ననలు పొందాలని హితవు పలికారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశం

**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లాలో మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టేందుకు అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మూలాలను పూర్తిగా పెకిలించి వేయాలని, ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో అమ్మకాలను పరిశీలించి వైద్యుల చీటీ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు




తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్‌తో పాటు మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్, డ్రగ్స్ డిటెక్షన్ కిట్ల ద్వారా ముమ్మర తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రం వార్షికోత్సవం ఘనంగా



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



కరీంనగర్ జిల్లాలో భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ అన్నారు. రేకుర్తి కొత్తపల్లి రోడ్డులో పోలీసు శాఖ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలు, మహిళలు, పిల్లలపై వేధింపులు పెరుగుతున్నాయని, ఇలాంటి సందర్భాల్లో భరోసా కేంద్రాలు బాధితులకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉండటం వల్ల బాధితుల్లో ధైర్యం పెరుగుతోందని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భరోసా కేంద్రం ప్రారంభమైన ఏడాదిలోనే అనేక మైలురాళ్లను దాటిందని, మహిళలు, చిన్నారులకు అండగా నిలిచి వారికి ఆత్మవిశ్వాసం కల్పించిందని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 47 ఫోక్సో, 13 అత్యాచారం కేసులు నమోదు చేశామని, బాధితులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. కౌన్సిలింగ్‌తో పాటు ఉపాధి శిక్షణలు కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పోలీస్ అధికారులు, భవిత కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జాతర ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాలు, హైమాస్ లైట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ దీపాలు, రోడ్లపై దుమ్ము తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఫైర్ ఇంజన్, 108 వాహనాలు, మెడికల్ క్యాంపులు సిద్ధంగా ఉండాలని, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 21 చోట్ల జాతర జరుగుతుందని, ముఖ్యంగా రేకుర్తి, హుజురాబాద్, కేశవపట్నం, వీణవంక, జూపాక, చల్లూరు, చింతకుంట, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకు తగిన విధంగా పోలీస్ బందోబస్తు, పార్కింగ్, మెడికల్, ఫైర్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో కాకా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కాకా జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, పోలీస్ అధికారులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీసీపీ మాట్లాడుతూ సేవ, క్రమశిక్షణ, నైతికతకు వెంకటస్వామి జీవితం నిదర్శనమని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన ఆయన దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సూపరింటెండెంట్స్ ఇంద్రసేన, సందీప్, సంధ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో గణిత దినోత్సవం ఘనంగా



**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజిని దేవి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గణిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. "తేదీ ద్వారా రోజు తెలుసుకోవడం", "వయస్సు లెక్కింపు", "గణిత పజిల్స్" వంటి ప్రదర్శనలు తల్లిదండ్రులు, సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల భాగస్వామ్యం వేడుకలకు మరింత వన్నె తెచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, గణిత ఉపాధ్యాయులు రాజ్ కుమార్, నవ్య, సుష్మ, దీపిక, సుప్రియతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ల సమస్యలపై సమగ్ర విచారణ అవసరం



**హుస్నాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవాలని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డీలర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. డీలర్లు ప్రజలకు నిత్యావసరాలను న్యాయంగా అందిస్తున్నప్పటికీ, గోదాంల నుంచి సరఫరా అయ్యే బియ్యం బస్తాల బరువులో తేడాలు ఉండటం వల్ల అనవసరంగా కేసులు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తూకం లోపాలకు డీలర్లు బాధ్యులు కాదని, గోదాంలోనే తూకం తనిఖీలు జరిపితే సమస్యలు నివారించవచ్చని సూచించారు. నెలల తరబడి కమిషన్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అద్దెలు, విద్య ఖర్చులు, బ్యాంకు రుణాలు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని వారు తెలిపారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా కేసుల బెదిరింపులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. అవసరమైతే ధర్నాలు, రోడ్ రోకోలు చేపడతామని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖలో అవినీతి, కమిషన్ వ్యవస్థపై ప్రజలు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. విజిలెన్స్, ఏసీబీకి ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం కనిపించడంలేదని వాపోయారు. డిజిటలైజేషన్ పేరుతో లంచాలు తగ్గకపోవడం, మధ్యవర్తులు పెరగడం ప్రజలకు అదనపు భారంగా మారిందని విమర్శించారు. రేషన్ వ్యవస్థలో పారదర్శకత కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డీలర్లు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ నేత గులామ్ మొయినుద్దీన్



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరంలోని 59వ డివిజన్ ముకరంపురకు చెందిన మహమ్మద్ గులామ్ మొయినుద్దీన్ (అజీమ్) కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిన్న రాత్రి 7 గంటలకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో, డిసిసి మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ ఇమ్రాన్, నాయకులు షాకీర్, ఆరీఫ్‌తో పాటు డివిజన్ మత పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ చేపడుతున్న పథకాలు, చర్యలు తనను ఆకర్షించాయని, అందుకే పార్టీలో చేరుతున్నానని మొయినుద్దీన్ ఈ సందర్భంగా తెలిపారు.

# సిపిఐ వందేళ్ల పండుగకు పిలుపు




**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 26న కరీంనగర్ నగరంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి, కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు, విజయాలను ప్రజలకు తెలియజేయాలని నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. సిపిఐ నగర కౌన్సిల్ సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటం, హైదరాబాద్ సంస్థానం విలీనం వంటి ఉద్యమాల్లో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రజాస్వామిక హక్కులు, జీవనోపాధి, గౌరవ జీవితం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తోందని, అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే అనేక చట్టాలు, హక్కులు సాధ్యమయ్యాయని, పేదల కోసం భూమి పంపిణీ, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించడంలో సిపిఐ కరీంనగర్‌లో ప్రత్యేక చరిత్ర కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో సిపిఐ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, ప్రజలే మతోన్మాద బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, గామినేని సత్యం, చెంచల మురళి, కసి బోసుల సంతోష చారి, మాడిశెట్టి అరవింద్, సత్యనారాయణ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్‌లో రహదారి గుంతలకు తాత్కాలిక పరిష్కారం



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని 45వ డివిజన్‌లో రహదారి పరిస్థితి దయనీయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిక్స్ ఊడిపోవడం, లోతైన గుంతలు ఏర్పడటంతో ప్రమాదాల ముప్పు పెరిగింది. ఈ సమస్యపై అధికారుల స్పందన కోసం ఎదురుచూడకుండా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, 45వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ అజీమ్ స్వయంగా ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో సిమెంట్ మాలుతో గుంతలను పూడ్చించారు. దీంతో పాదచారులు సురక్షితంగా నడవగలిగే అవకాశం ఏర్పడగా, వాహనదారులు కూడా ప్రమాద భయం లేకుండా ప్రయాణం చేయగలిగారు. అజీమ్ మాట్లాడుతూ, ప్రజలకు చిన్న ఇబ్బంది వచ్చినా అది మన బాధ్యత. సమస్యను గుర్తించి పరిష్కారం చూపడమే ప్రజాప్రతినిధుల కర్తవ్యం. అధికారుల చర్యలు ఆలస్యమైతే ప్రజల ఇబ్బందులు పెరుగుతాయి. అందుకే నా వంతుగా తక్షణ చర్యలు చేపట్టాను అని తెలిపారు. స్థానికులు ఆయన చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికల కోసం మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై నిత్యం స్పందించే నేతగా అజీమ్ నిలుస్తున్నారు. సొంత ఖర్చుతో గుంతలు పూడ్చడం అభినందనీయం అని అన్నారు. ప్రజలు 45వ డివిజన్‌లో రహదారి అభివృద్ధి పనులను శాశ్వతంగా చేపట్టాలని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యక్షంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్న అజీమ్ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారు.

# కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత మేడిపల్లి సత్యం తీవ్ర స్పందన




**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం తీవ్రంగా స్పందించారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ పార్టీ అప్రతిహత విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన గ్లోబల్ సమిట్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ట దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పెరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే ప్రతి ఎన్నికలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తమ అంతర్గత కలహాలను ప్రజలపై రుద్దకూడదని, కెసిఆర్ కుమార్తె కవిత స్వయంగా బిఆర్ఎస్ పాలనలో జరిగిన అక్రమాలను బయటపెడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్, హరీష్ రావు చెరోవైపు పార్టీని చీల్చాలని చూస్తున్నారని, కెసిఆర్ ఆందోళనతో పార్టీని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని, కెసిఆర్ ఎప్పుడైనా అసెంబ్లీ సమావేశం పెట్టినా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ, అభివృద్ధి కార్యక్రమాలు, బిఆర్ఎస్ ఇచ్చిన దళిత బంధు వంటి అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సత్యం స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవం




**హుస్నాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో గణిత శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ భారతీయుల గణిత పరిశోధనలో కృషి వెలకట్టలేనిదని, క్రీస్తుపూర్వం నుంచే చంద్రుడు –భూమి మధ్య దూరాన్ని లెక్కించగలిగారని గుర్తుచేశారు. దేవాలయాలు, చారిత్రక కట్టడాల్లో రేఖా శాస్త్ర గణితాన్ని వివరించారు. రామానుజన్ చిన్న వయసులోనే చేసిన పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందాయని అన్నారు. గణిత అధ్యాపకురాలు జి. లక్ష్మి 1729 సంఖ్యకు రామానుజన్ ఇచ్చిన ప్రత్యేక వివరణను వివరించారు. విద్యార్థులకు క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కె. రాజ్యలక్ష్మి వ్యవహరించగా, వైస్ ప్రిన్సిపాల్ వి. అనిల్ కుమార్, బాలరాజు, చంద్రమౌళి, నైనా దేవి, విజయ, అనిత, షబీ ఫాతిమా, శ్రీనివాస్, రమేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మీర్జాపూర్ గ్రామంలో నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం




**హుస్నాబాద్ నియోజకవర్గం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మీర్జాపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా వేల్పుల సంపత్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు ఎన్నికైన సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో అధికారిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అందరి సహకారంతో మీర్జాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు. పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరణ్ కుమార్, వార్డ్ సభ్యులు పొన్నబోయిన రాజు, కార్తీక్, జ్యోష్న, రేణుక, తిరుపతి, శ్రీశైలం, స్వరూప పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి కె. కవిత, పంచాయతీ కార్యదర్శి వి. ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ పి. నందయ్యతో పాటు గ్రామ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు హాజరై నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, సమిష్టి కృషితో మీర్జాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాష్ట్రపతి ఎట్ హోమ్ కార్యక్రమంలో సుడా చైర్మన్ పాల్గొనడం




**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన 'ఎట్ హోమ్' రిసెప్షన్ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి నమస్కారం చేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రపతి నిలయంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం




**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం దాదాపు 45 రోజుల పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని తన సొంత ఖర్చుతో ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సోమవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం ఇబ్బందులు పడకుండా, సమయం వృథా కాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయడానికి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని తపనతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కాలేజీలలో లెక్చరర్లు మంచి విద్యాభ్యాసం అందిస్తున్నారని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా గవర్నమెంట్ కళాశాలలు పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రైవేట్ సంస్థల ఆకర్షణకు గురికాకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు తమ చదువులతో పాటు నీట్, ఐఐటి, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోవాలని, లెక్చరర్లు ఈ దిశగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవం



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: శాతవాహన విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల గణితశాస్త్ర విభాగంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విభాగాధిపతి డాక్టర్ కే. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణితంపై అవగాహన పెంపొందించుకోవాలని, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని స్మరించుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రమాకాంత్ మాట్లాడుతూ రామానుజన్ అతి చిన్న వయసులోనే రాయల్ సొసైటీ ఆఫ్ మ్యాథమెటిక్స్ లండన్ సభ్యుడైన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన ఇన్ఫినిటీకి సంబంధించిన సూత్రాలు, సూక్ష్మమైన గణిత పరిశోధనలు ప్రపంచవ్యాప్తంగా అమూల్యమైనవిగా నిలిచాయని పేర్కొన్నారు. విద్యార్థులు రామానుజన్‌పై పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలకు దారితీయాలని సూచించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు డా. ఏ. రవి కుమార్, జే. పరశురాం, కే. అనూష, డా. జోసఫ్ రాజ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాల్లో సుడా చైర్మన్ పాల్గొనడం



**కొత్తపల్లి మండలం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకురావడంలో తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎల్గందల్, బహదూరా?న్ పేట్, చామన్ పల్లి, చర్లభూత్కూర్, దుబ్బపల్లి, ఫకీర్ పేట్, జూబ్లీ నగర్, ఎలబోతారం గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. మిగతా గ్రామాల సర్పంచులు ఆహ్వానించినప్పటికీ సమయాభావం వల్ల హాజరుకాలేకపోయారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, పిట్టల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## నూతనగ్రామ పంచాయితీ పాలక వర్గానికి సన్మానం



**ఇల్లంతకుంట, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నూతనగ్రామ పంచాయితీ కొత్త పాలక వర్గాన్ని యువనాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పంచాయితీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు. సన్మాన కార్యక్రమంలో సుధాగోని శ్రీనాథ్ గౌడ్, గడ్డమిది తిలక్ గౌడ్, కొండ నరేష్, నాగుల హరీష్, చిమ్మనిగొట్టు శ్రీనివాస్, సమ సంతోష్, సిరిపురం లక్ష్మినారాయణ, నల్లగొండ శంకర్, పిల్లి ప్రణయ్, పిల్లి లచ్చయ్యతో పాటు పలువురు యువనాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచన



**మంచిర్యాల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. సోమవారం ఆకస్మికంగా ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణాలను పరిశీలించి గుత్తేదారులతో సమన్వయం చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్లతో ఆసుపత్రి, 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. వైద్య కళాశాల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్య పెంపొందించి సేవలను మరింత చేరువలో ఉంచే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. అంతకుముందు పాత మంచిర్యాలలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు చేయూత అందించే పథకాలు అమలవుతున్నాయని, భవన్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపై తీవ్ర విమర్శలు



**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కొత్తగా తీసుకొస్తున్న వికసిత్ భారత్ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టంపై తెలంగాణ కార్మిక సంఘాల న్యాయ సలహాదారు జక్కనపల్లి గణేష్ తీవ్రంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ పేదల పొట్ట కొట్టడమే దేశభక్తి కాదని, ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధికి, మహిళా సాధికారితకు, వ్యవసాయ సుస్థిరతకు కీలకంగా నిలిచిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా చెక్‌డ్యామ్‌లు, రహదారులు, నీటి వసతులు, బావుల పునరుద్ధరణ వంటి పనులు జరిగి కోట్లాది మంది ఉపాధి పొందారని తెలిపారు. కేంద్రం నిధులు తగ్గిస్తూ, రాష్ట్రాలపై భారాన్ని మోపడం అన్యాయమని, కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీని స్పాన్సర్ స్కీముగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. బయోమెట్రిక్, జిపిఎస్ విధానాలు కూలీలకు ఇబ్బందులు కలిగిస్తాయని అన్నారు. ప్రజల ఉపాధి హక్కును కాపాడేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు.

## కాబోయే డాక్టర్లకు బండి సంజయ్ సందేశం




**కరీంనగర్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రతిమ మెడికల్ కాలేజీ 24వ వార్షికోత్సవంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, అమ్మ జన్మనిస్తే పునర్జన్మ ఇచ్చేది డాక్టరేనని, అందుకే వైద్య వృత్తి పవిత్రమని అన్నారు. కాబోయే డాక్టర్లు ఫార్మా కంపెనీలు, డయాగ్నస్టిక్ సెంటర్ల వలలో పడకుండా ప్రజలకు నిజాయితీతో సేవలందించాలని సూచించారు. వైద్య విజ్ఞానంలో ఎప్పటికప్పుడు మార్పులు వస్తాయని, అప్‌డేట్ కాకపోతే రోగుల పాలిట వైకుంఠ యాత్ర అవుతుందని హెచ్చరించారు. కోవిడ్ సమయంలో ఆసుపత్రులు డబ్బు కోసం ప్రాణాలను గాలికి వదిలేశాయని గుర్తుచేస్తూ, వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా సేవగా భావించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే డాక్టర్లు అక్కడ సేవలందించేందుకు ముందుకు వస్తారని, పీజీ సీట్లు పెంచి ఫీజులను అందుబాటులో ఉంచేలా ప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. తనపై 109 కేసులు పెట్టినా ప్రజల కోసం పోరాడి కేంద్ర మంత్రిగా ఎదిగానని, అదే విధంగా డాక్టర్లు కూడా నిబద్ధతతో పనిచేస్తే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని బండి సంజయ్ పేర్కొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం



**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి పట్టణ అభివృద్ధి కోసం శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు పలు కార్యక్రమాలను ప్రారంభించి, పరిశీలించారు. రంగంపల్లి 10వ వార్డులో క్రిస్టియన్ స్మశాన వాటిక ప్రహరీ గోడ, మురికి కాలువ నిర్మాణానికి రూ.52 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. సుభాష్ నగర్ 27, 28వ వార్డుల్లో రూ.93.51 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డు, సిసి డ్రైన్, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. ఆర్డిఓ ఆఫీస్ వద్ద రూ.2.95 కోట్లతో 1700 కేఎల్ సామర్థ్యం గల కొత్త వాటర్ ట్యాంక్, చందపల్లిలోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద రూ.103 లక్షలతో 500 కేఎల్ సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, సంక్రాంతి నాటికి రహదారి, లైటింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. త్వరలో కూరగాయల మార్కెట్ పనులు కూడా ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణానికి రూ.63 కోట్లతో పాటు మరో రూ.15 కోట్లు మంజూరు చేశారని, అన్ని వార్డుల్లో అవసరమైన చోట నిధులు వినియోగించి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ భూములపై వినతిపత్రం



**జగిత్యాల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మల్యాల మండలంలోని ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన భూములు పూర్తిగా దేవాలయానికే చెందాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర గోశాల సంపర్క్ ప్రముఖ్ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ భూములను ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూములుగా గుర్తించి మార్కింగ్ చేయడం వల్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయం ఈవో అనుమతి లేకుండా హద్దులు ఏర్పాటు చేయడం తగదని, వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. భక్తులు గిరి ప్రదక్షిణ చేసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫారెస్ట్ అధికారులు గుర్తించిన భూములన్నీ ఆలయ అభివృద్ధికి వినియోగించాలనే అభ్యర్థన వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం అవసరమైతే అదనంగా భూములు కేటాయించేందుకు సిద్ధమని, కానీ భూములను వేరే వారికి అప్పగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఆలయ ఈవో, డీఎఫ్ఓ, ఆర్డీఓలకు కూడా వినతిపత్రం అందజేయగా, వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి పద్మాకర్, కార్యదర్శి కస్తూరి రాజన్న, కోశాధికారి మామిడాల రాములు, సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్, కార్యదర్శి వడ్లగట్ట భూమేష్, ఎదురుగాట్ల పరంధాం, అనుపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి పాఠశాలలో టాయిలెట్లు 45 రోజుల్లో పూర్తి చేస్తానని సర్పంచ్ హామీ



**హుస్నాబాద్ నియోజకవర్గం, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పాంద్రాల దాము, గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సమస్యగా ఉన్న టాయిలెట్లను 45 రోజుల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. టాయిలెట్ల నిర్మాణానికి భూమి పూజ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదే పాఠశాలలో చదివిన తనకు ఆ పాఠశాలపై ప్రత్యేకమైన అనుబంధం ఉందని, అందుకే టాయిలెట్ల నిర్మాణానికి ముందడుగు వేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 300కు పైగా విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. అలాగే గౌరవెల్లి డ్యామ్ నిర్వాసితుల సమస్యలను, ఆడపిల్లలకు 5 లక్షల రూపాయలు అందేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాచర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు అవసరం




**సిద్దిపేట, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సోమవారం సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కే. హైమావతి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలు, వాగులు ఉప్పొంగడం, ప్రజలు మరియు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి పరిస్థితుల్లో ముందస్తు అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విపత్తుల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలి అనే అంశాలను మాక్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా ప్రదర్శించారని చెప్పారు. ఇటీవల జిల్లాలో అధిక వర్షాల సమయంలో అధికారులు స్పందించిన తీరును గుర్తుచేసిన కలెక్టర్, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు పరిశ్రమల్లో పనిచేసే సిబ్బంది రక్షణ చర్యలను పాటించి సురక్షితంగా బయటపడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, పోలీస్, ఇరిగేషన్, అగ్నిమాపక, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఆదర్శ గ్రామాల లక్ష్యం



**హుజురాబాద్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచుల పాలన వారధిగా కొనసాగాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు కేటాయిస్తామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామాల్లో కూడా అదే రీతిలో పాలన కొనసాగించాలని సూచించారు. గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం







**వరంగల్, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విశాఖపట్నంలో జరిగిన 34వ ఇంటర్నేషనల్ వాకర్స్ కన్వెన్షన్‌లో డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. 2019 నుండి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, వాకర్స్ ఇంటర్నేషనల్‌లో డిప్యూటీ గవర్నర్, క్యాబినెట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ పలు ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన సేవలను గుర్తించి గవర్నర్ పదవికి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తన ఎన్నికలో సహకరించిన వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిరాజు, వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేశిని లక్ష్మీనారాయణ, తడక కుమారస్వామి, ఎల్ల గౌడ్, జంగా గోపాల్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ ద్వారా మరిన్ని ప్రజాయుత, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వరంగల్ నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ -హనుమకొండ, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం 7వ డివిజన్‌లో రూ.100 లక్షలతో సైడ్ డ్రైనేజీ, కల్వర్ట్ నిర్మాణం, పబ్లిక్ గార్డెన్‌లో చిన్నారుల ఆట వసతుల కల్పన పనులకు మేయర్ గుండు సుధారాణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కాకాజీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఒక్కో వార్డుకు 50 లక్షలు కూడా కేటాయించని పరిస్థితి ఉండగా, ఇప్పుడు ప్రతి వార్డుకు 5 కోట్ల పైగా నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ నిధులు, ఎమ్మెల్యే నిధులు, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, అభివృద్ధి విషయంలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, యువ నాయకులు తోట పవన్, మాజీ కార్పొరేటర్ శేఖర్, సోమ నాగేశ్వర్ రావు, బిన్నీ లక్ష్మణ్, వాకర్స్ అసోసియేషన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు. విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ – తెలంగాణ ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సమన్వయంతో వరద ప్రమాదాల నివారణపై మాక్ ఎక్స్‌ర్సైజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్, రెవెన్యూ అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎన్సిసి, ఎన్‌ఎస్‌ఎస్, ఇతర స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా పాల్గొని రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స, ప్రజల తరలింపు, సహాయక చర్యల సమన్వయం వంటి అంశాలను ప్రదర్శించారు. విపత్తు సమయంలో ప్రభుత్వ విభాగాలు స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయం ఎంత కీలకమో ఈ మాక్ డ్రిల్ ద్వారా స్పష్టమైంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముందస్తు సిద్ధతను మరింత బలోపేతం చేస్తాయని అధికారులు తెలిపారు.

## సిద్దిపేటలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా




**సిద్దిపేట, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా డిసెంబర్ 23న నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రతా అధికారి జయరామ్ తెలిపారు. ఈ మేళా సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయంలో గది నెం. F-27లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా పాత లైసెన్సులను రీన్యువల్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9599097265, 9398615422 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు..!




**న్యూఢిల్లీ:, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ ట్రయల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఆ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది.దాంతో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీతోపాటు ఈ కేసులోని ఇతరులకు నోటీసులు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది.ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందిందని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది.

## భారత్ హిందూ దేశం.. రాజ్యాంగ ఆమోదం అవసరం లేదు



**న్యూఢిల్లీ:, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఇప్పటికే హిందూ దేశమని .. దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. దీనికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమా? భారత్ హిందూ దేశం అన్నది కూడా అలాంటి సత్యమే. హిందుత్వ భావజాలాన్ని విశ్వసించే ఆర్ఎస్ఎస్.. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పార్లమెంటు చట్టాన్ని సవరించాలా..? వద్దా..? అనే దాని గురించి పట్టించుకోదు. ఎందుకంటే మేము హిందువులం. మన దేశం హిందూ దేశం. రాజ్యాంగ పీఠికలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అభ్యంతరం లేదు. భారతదేశాన్ని మాతృభూమిగా భావించి, భారతీయ సంస్కృతిని గౌరవించి, ఇక్కడి పూర్వీకుల వారసత్వాన్ని గౌరవించే వ్యక్తి ఉన్నంత వరకూ భారత్ హిందూ దేశంగానే ఉంటుంది. ఎందుకంటే హిందుస్థాన్ అనేది పుట్టుకతోనే హిందూ దేశం. ఇది సత్యం' అని వ్యాఖ్యానించారు.

## బిజెపి పేదలకు వ్యతిరేకం

**: అఖిలేష్ యాదవ్**



**లక్నో :, డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిజెపి ప్రభుత్వం పేదలకు వ్యతిరేకమని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సోమవారం తీవ్రంగా బిజెపిని విమర్శించారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'బిజెపి పాలనలో ద్వేషం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అదుపు లేకుండా పెరుగుతున్నాయి. మిగతావన్నీ తగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ ఎలా మనుగడ సాధించగలదు? అందుకే ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కార్డులను వారు తొలగిస్తున్నారు. ఈ విషయంలో అదనపు ఖర్చుల భారాన్ని రాష్ట్రాలపై భారం మోపి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంది. సూటిగా చెప్పాలంటే బిజెపి పేదలకు వ్యతిరేకం' అని ఆయన ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించారు.
ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకం కింద ఆరు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఉపాధి కార్డుల్ని తొలగించినట్లు అఖిలేష్ యాదవ్ ఎక్స్ పోస్టులో తెలిపారు. బీహార్‌లో 1.04 కోట్లు, ఉత్తరప్రదేశ్ : 09.4 లక్షలు, ఒడిశా 41.6 లక్షలు, మధ్యప్రదేశ్ 32.7 లక్షలు, పశ్చిమబెంగాల్ 24.2 లక్షలు, రాజస్థాన్ 10.5 లక్షల ఉపాధి కార్డులను తొలగించినట్లు అఖిలేష్ యాదవ్ గ్రాఫిక్స్ ద్వారా ఎక్స్ పోస్టులో హైలెట్ చేశారు.

# రేకుర్తి భూములపై ప్రజల ఆవేదన

**ప్రభుత్వానికి విజ్ఞప్తి .**



**కొత్తపల్లి , డిసెంబర్ 22 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి మండలంలోని రేకుర్తి గ్రామంలో భూముల సమస్యపై ప్రజలు ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తున్నారు. రేకుర్తిలో భూములు పట్టా భూములు, ప్రభుత్వ అసైన్మెంట్ భూములు, కుంట శిఖం భూములు, గుట్ట ప్రాంతాలు వంటి విభాగాలుగా విభజించబడ్డాయి. వీటిలో ఎరుకల గుట్ట (సర్వే నం.137), ఊరగుట్ట (సర్వే నం.55) ప్రభుత్వ భూములుగా గుర్తించబడ్డాయి.1977లో అమలులోకి వచ్చిన ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్లు నిషేధించబడ్డాయి. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు చేసిన సవరణలతో 22-A లిస్టు రూపొందించబడింది. ఆ లిస్టులో రేకుర్తి ప్రభుత్వ భూములు కూడా చేరాయి. ప్రజల అవగాహన లోపం కారణంగా కొందరు రైతులు ప్రభుత్వ భూములు అమ్ముకోవడం జరిగింది. ప్రభుత్వం నోటీసులు జారీ చేసి, అమ్మిన భూములను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ భూములపై ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ఎస్సీ వర్గాలకు ప్లాట్లు కేటాయించింది.అయితే, 2007 నుండి 2025 వరకు రేకుర్తి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టా భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం వెనుక ఉన్న శక్తులు ఎవరో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు రాజకీయ అవకాశవాదులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.రేకుర్తి ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పట్టా భూముల రిజిస్ట్రేషన్లు జరగాలని, ప్రభుత్వ భూములపై కబ్జాలను అరికట్టాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను నిలువరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, వాస్తవాలను తెలుసుకోవడానికి న్యాయవాదులను సంప్రదించాలని, రాజకీయ మాయాజాలంలో పడకూడదని న్యాయవాది దుర్గం మారుతి నేతకాని పిలుపునిచ్చారు.రేకుర్తి ప్రజల ఐక్యత వర్ధిల్లాలని, భూముల సమస్యపై వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడానికి త్వరలో మీడియా సమావేశం నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## కొత్తపేట డివిజన్ కార్పొరేటర్‌ను కలిసిన ఖుషీ జహంగీర్



**కొత్తపేట, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్బీనగర్ మునిసిపాలిటీ మాజీ మైనారిటీ మోర్చ అధ్యక్షుడు, ప్రస్తుతం న్యూజిలాండ్‌లో స్థిరపడిన ఖుషీ జహంగీర్ కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.చాలా రోజుల తర్వాత కలిసిన మిత్రులు కొత్తపేట డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసేవా చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పవన్ కుమార్, కొత్తపేట డివిజన్‌లో భారతీయ జనతా పార్టీకి బలమైన పునాది వేసిన సీనియర్ నాయకుడు వజీర్ కుమార్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన నాయకత్వం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో ఖుషీ జహంగీర్ సహోదరుడు తన్వీర్, జగన్మోహన్, నాయకోటి ప్రదీప్ కుమార్, కొత్తపేట డివిజన్ బిజెపి జనరల్ సెక్రటరీ గట్టు మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన



**మంచిర్యాల, డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైదరాబాదులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు 10 వేల చొప్పున మ్యాపింగ్ చేస్తూ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. జనవరి 13, 2026లోగా ఈ ప్రక్రియ ముగియాలని, ఓటర్ల జాబితాలో ఉన్న బ్లర్, చిన్న, తప్పు ఫోటోలు గుర్తించి ఫారం 8 ద్వారా సరిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బి.ఎల్.ఓ.ల వారీగా సమీక్ష నిర్వహించి, పురోగతి లేని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను దోచుకోవడానికి మోడీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదలడం లేదు : ఖర్గే



**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ ఏడాదిలోనే మరోసారి రైల్వే ఛార్జీలను పెంచి ప్రజలపై మరో భారాన్ని మోపింది. దీంతో సామాన్య ప్రజలను దోచుకోవడానికి మోడీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదలడం లేదని సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైల్వే ఛార్జీలను పెంచి మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపిందని ఖర్గే ఆరోపించారు. రైల్వేలు ప్రస్తుతం నిర్లక్ష్యం, ఉదాసీనత, నకిలీ ప్రచారానికి గుర్తుగా ఉన్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.
ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను రద్దు చేసినప్పటి నుండి రైల్వేలలో జవాబుదారీతనం తగ్గిపోయింది. ప్రస్తుతం దిగజారుతున్న రైల్వే పరిస్థితిని పరిష్కరించడం కంటే కేంద్ర ప్రభుత్వం ప్రచారంపైనే దృష్టి పెట్టిందని ఖర్గే కేంద్రంపై విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలను దోచుకోవడానికి ఏ అవకాశాన్నీ వదలడం లేదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోయే కొన్నిరోజుల ముందు మరోసారి రైల్వేఛార్జీలను పెంచింది. ఈ సంవత్సరంలోనే రైల్వేఛార్జీలు పెంచడం ఇది రెండోసారి. ప్రత్యేక రైల్వే బడ్జెట్ లేకపోవడంతో జవాబుదారీతనం నశించింది. మోడీ ప్రభుత్వం కాంక్రీటు డెలివరీ కటే నకిలీ ప్రచారంలో బిజీగా ఉండటంతో రైల్వే కుశించిపోతోంది' అని ఖర్గే ఎక్స్ పోస్టులో ఆరోపించారు. ఈ సందర్భంగా ఖర్గే రైల్వే ప్రమాదాలను ఎత్తిచూపారు. ఎన్‌సిఆర్‌బి సమాచారం ప్రకారం.. 2014 -2023 వరకు 2.18 లక్షల మంది రైల్వే ప్రమాదాల్లో మృతి చెందారు. ఈ లెక్కల్నిబట్టి చూస్తే రైలు ప్రమాదం సురక్షితం కాదని ఆయన నొక్కి చెప్పారు. రైల్వేలపై ఊదరగొడుతున్న ఐదేళ్ల హైప్‌లో ఎలాంటి సీరియస్‌నెస్ లేదు. కవాచ్ (ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్) 3 కంటే తక్కువ మార్గాలను, 1 శాతం కంటే తక్కువ లోకోమోటివ్‌లను కవర్ చేస్తుంది. ఈ కవాచ్ అనేది మోడీ ప్రసంగాల్లో మాత్రమే ఉంటుంది. నిజంగా ఉండదు. రైల్వేలో 3.16 లక్షల ఖాళీలున్నాయి. యువత పర్మినెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. కాంట్రాక్టు నియామకాలు పెరుగుతున్నాయని (జీత భత్యాలపై తాజా వార్షిక నివేదికను ఉటంకిస్తు) ఖర్గే విమర్శించారు. శిక్షణ, మానవ వనరుల అభివృద్ధికి నిధులు విడుదల సరిగ్గా లేవు. 2023-24లో 42 శాతం నిధులు ఖర్చయితే.. 2024-25లో 68 శాతం మాత్రమే ఉపయోగించడబడ్డాయి. లోకో పైలట్లు ప్రాథమిక విరామాలను నిరాకరించింది. పార్లమెంటు స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం అమృత్ భారత్ కింద 453కి ఒక స్టేషన్ మాత్రమే అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఇదే మోడీ ప్రభుత్వం అభివృద్ధిపై వేస్తున్న క్రూరమైన జోక్ అని ఖర్గే మండిపడ్డారు. రైళ్లలో ఎటిఎంలను ప్రమోట్‌కి 2,640 కోట్ల రూపాయలు రైల్వేలు నష్టపోయాయని కాగ్ 2024 నివేదిక వెల్లడించింది. అయితే మరోవైపు సీనియర్ సిటిజన్ రాయితీలు రద్దు చేయడం వల్ల వృద్ధుల నుంచి రూ. 8,913 కోట్లను వసూలు చేయడం జరిగింది అని ఖర్గే ప్రస్తావించారు. 160 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తాల్సిన వందే భారత్ రైలు 76 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తుతుందని, ఇదే మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అని ఖర్గే ఆరోపించారు.